

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 01-02-2026 పేజీలు : 16


## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రభుత్వమే నిర్వహించాలి

......వంగూరు రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.....




13 పేజీలో...

## ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- బియ్యం యజమానిపై ఆటోపై కేసు నమోదు
- అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు తప్పవు
- సివిల్ సప్లై అధికారి వేముల నాయక్

3 పేజీలో...



# విద్యార్థుల భద్రతే -తొలి ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే చర్యలు తప్పవు**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యం తమ మొదటి ప్రాధాన్యత అని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తకోట బి.సి. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అస్వస్థతకు గురైన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

12 పేజీలో...

## నిరుపేదలకు అండగా..

- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



13 పేజీలో...

## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

- ప్రజాదరణ పొందుతున్న విజన్ ఆంధ్రకు అభినందనలు
- బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్.



అనంతగిరి, జనవరి 31 (విజన్ ఆంధ్ర) : ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ విశ్వసనీయ సమాచారాన్ని అందిస్తున్న ప్రముఖ తెలుగు దినపత్రిక "విజన్ ఆంధ్ర" రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన నివాసంలో ఆ పత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచురిస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్న "విజన్ ఆంధ్ర" దినపత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా విజన్ ఆంధ్ర రిపోర్టర్ గరిడేపల్లి రాముని అభినందించారు.

## నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

అదనపు కలెక్టర్ అంకిత్

ఎన్నికల పరిశీలకులతో కలిసి అధికారులతో సమీక్ష

12 పేజీలో...

## సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యం

జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

12 పేజీలో...

# కన్ను శరీరంలో అత్యంత విలువైనది - సర్పంచ్ కుంజా వినోద్



ములకలపల్లి జనవరి 31(విజన్ ఆంధ్ర) : జగన్నాధపురం రైతు వేదిక నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంజా వినోద్ శనివారం ప్రారంభించారు. ఈ శిబిరంలో ఓపి, కంటి పరీక్షలు, మందులు ఉచితంగా అందించారు. పాల్వంచకు చెందిన డాక్టర్ వి. హరిబాబు పర్యవేక్షణలో ఆర్ఆర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడుతూ మానవ శరీరంలో కన్ను అత్యంత ప్రధానమైనదని దానిని సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామ్మోహన్ రావు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పామర్తి కృష్ణ, గాదిగోని జగదీష్, తన్నీరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగాస్వపరిపాలన దినోత్సవం వేడుకలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర జనవరి 31సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల కొండపాక మండలంలో సాయి పబ్లిక్ స్కూల్ ఈరోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించినట్టు సాయి పబ్లిక్ స్కూల్ హెడ్మాస్టర్ బలగం దామోదర్ తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు పిల్లలకు భవిష్యత్తులో చాలాఉపయోగపడతాయని ఇప్పటినుండి వారికి క్రమశిక్షణ అలవాటు అవుతుందని అన్నారు. పిల్లలకు క్రీడలతో దిన చర్యలు ఉపాధ్యాయులతో ఇలా మెలిగాలి పిల్లలు ఎలా ఉంటారు అన్న భావన వారికి సొంతగా తెలిసి వచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంఈఓ గా సిహెచ్ తేజస్విని ప్రధానోపాధ్యాయులుగా రామ హంసక. ఎస్ వర్ధిని ఎస్ శివకుమార్. నికిత అశ్విని పల్లకి హర్షిత అభిలాష్ రజిత సుకన్య తదితరులు పాల్గొన్నారు అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆటలపోటీలోవిద్యార్థులకుబహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆడే గజేందర్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని మాజీ పీసీసీ గంఢ్రత్ సుజాత సోదరి నూతన గృహ ప్రవేశానికి హాజరై శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయండి జరిగింది... ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, కప్పర్ల సర్పంచ్ అరుణ్ , ఉప సర్పంచ్ నర్సింహులు నాయకులు సంతోష్, రామ్ లాఖన్ తదితరాలు పాల్గొనారు



# ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ములకలపల్లి జనవరి 31(విజన్ ఆంధ్ర) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12 వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శనివారం ములకలపల్లి మండలంలోని పూసుగూడెం, ఒడ్డు రామవరం గ్రామాలలో జరిగిన సమావేశాలలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారులకు లాభం వచ్చేలా చట్టాలను తయారు చేస్తున్నదని ఈ విదనాలు దేశ ప్రజల ప్రయోజనాలు పణంగా పెట్టడమేనని అన్నారు. ఈ మధ్య కాలంలో గ్రామీణ ఉపాధి చట్టం పేరు మార్చి వీబీ జి రామ్ జి అనే కొత్త పేరుతో ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా తయారు చేశారాని ప్రజాస్వామ్య పద్దతిలో చట్టాలను చేయకుండా రహస్యంగా కార్పొరేట్ అనుకూల నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి



పెట్టని అన్నారు. మెజారిటీ ప్రజల అనుకూల నిర్ణయాలు చేయాలని కార్మికులు కర్షకులకు అన్యాయం చేయాలని చూస్తే సంఘటితశక్తులన్నీ ఏకమైతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ రాంబాబు, మాలోత్ రావుజా, పాయం అమల, భూక్యా శ్రీదేవి, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శిరి, లచ్చిరాం. తదితరులు పాల్గొన్నారు

# అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలి...

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి..

బోధన్, జనవరి 31(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక వార్డు కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. పట్టణ ఎన్నికల్లో 22 వార్డులలో గెలుపే లక్షంగా పని చేయాలని అభ్యర్థులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలలో తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో బీజేపీ పార్టీలో చేరారు. వీరికి ఎంపీఆర్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు గోపి కిషన్, వివిధ మండలాల




అధ్యక్షులు, పట్టణ మాజీ అధ్యక్షులు బాలరాజు, సీనియర్ నాయకులు, బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్మికుడు పనిగంటలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి పాటుపడాలి

మందమర్రి,జనవరి 31(విజన్ ఆంధ్ర) ప్రతి కార్మికుడు బొగ్గు ఉత్పత్తి లో పని గంటలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి పాటుపడాలని మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ పేర్కొన్నారు. శనివారం మందమర్రి జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జనవరి 2026 మాసం ఉత్పత్తి ఉత్పాదకత,సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గడిచిన జనవరి మాసంలో మందమర్రి ఏరియా 2.05 ఉత్పత్తి సాధించినట్లు ,44 రేకుల బొగ్గు రవాణా జరిగినట్టు తెలిపారు. అండర్ గ్రౌండ్ గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి విగాతం కలుగుతుందని, ఈ సమస్యను పరిష్కరించడానికి యూనియన్ నాయకులతో కలిసి ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. కార్మికులు అధికారులు యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో 100% ఉత్పత్తి సాధించడానికి




కృషి చేస్తున్నట్టు అన్నారు. అలాగే గైర్హాజరు శాతాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈఓఎం బాలాజీ భగవతి, డీజీఎం పర్సనల్ అశోక్, ఐఈడి డీజీఎం కిరణ్ కుమార్,సివిల్ ఎస్ఈ శ్రీధర్, సీనియర్ పిఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

# నిజాంపేట్ భవ్యాస్ ఆనందంలో వైభవంగా 22వ బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ -- ఉత్సవాల్లో వెల్లివిరిసిన భక్తిశ్రద్ధ

నిజాంపేట్, జనవరి 31: (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాలను భవ్యాస్ ఆనందం డైరెక్టర్ శ్రీ వి. ఆనంద ప్రసాద్, అపార్ట్‌మెంట్ నివాసితుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ రజిత రవి కాంత్ , నాయకులు ప్రవీణ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అతిథులు మాట్లాడుతూ, భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్‌లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవ్యాస్ యూత్ సభ్యులు సందీప్



రెడ్డి, హేమంత్, రామకృష్ణ, సీతారామ రావు, దుర్గారెడ్డి తదితరులు చురుకుగా పాల్గొన్నారు. అలాగే అపార్ట్‌మెంట్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పుష్పాలంకరణతో సుందరంగా అలంకరించగా, భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.



# విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన...సర్పంచ్‌లు

నేరడిగొండ, జనవరి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో... ఎమ్మెల్యే నివాసంలో... ఎమ్మెల్యే ఆదేశాల మేరకు... మండలంలోని బంధంరెగడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బర్దవల్ జీవన్ మరియు వాడుర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్‌లు విజన్ ఆంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించారు... ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల విజన్ ఆంధ్ర దిన పత్రిక విలేఖరి నాందేవ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం

తరిగొప్పుల, జనవరి 31 ( విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన కాసర్ల రాణి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు మానవత్వం చాటుకున్నారు. శనివారం రోజున బాధిత కుటుంబానికి 50 వేల రూపాయలు తమ కుమార్తెలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కావటి సుధాకర్ మాట్లాడుతూ, గ్రామంలో ఇంకా ఎవరికైనా పేద కుటుంబాలకు ఆపద జరుగుతే గ్రామ ప్రజలు ముందుకు వచ్చి తమకు తోచిన అంతా సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన రాజు, కుంభం రమేష్, నీల కనకరాజు, బాల కుమార్, నీల నరసింహులు, కాటం నరేష్, భాష బోయిన నవీన్, బాల్రాజ్ , శ్రావణ్, సందీప్ , నరేష్, రాజు, ఐలయ్య నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జి.హెచ్.ఎం.సి కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ సమస్యలపై గళం ఎత్తిన కార్పొరేటర్ రావుల శేషగిరి

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ



కుత్బుల్లాపూర్, జనవరి 31: (విజన్ ఆంధ్రా) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కార్పొరేటర్ రావుల శేషగిరి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మౌలిక సదుపాయాలు, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి పనులకు దారి తీయనున్నదని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కొల్లాపూర్ జనవరి 31 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో అక్రమంగా ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఒక ఆటోలో తరలిస్తుండగా, పెంట్లవెల్లి పోలీసు పట్టుకున్నారు. పట్టుకున్న బియ్యం ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించి విషయాన్ని సివిల్ సప్లై అధికారి వేముల నాయక్ కు చేరవేశారు. శనివారం సివిల్ సప్లై అధికాంలో నాయక్ పెంట్లవెల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకొని స్టేషన్ పరిధిలో ఉన్న ఆటో పై, అలాగే బియ్యం యజమానిపై కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారి, ఎస్సై రామన్ గౌడు లు తెలిపారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారి వేముల నాయక్, ఎస్సై రామన్ గౌడు లు మాట్లాడుతూ, ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని వాళ్లు హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి ఏఎస్ఐ ఖయ్యూం పోలీసులు మోహన్ నాయక్ లు పాల్గొన్నారు.

# పురపోరులో త్రిముఖ పార్టీల పోటీ

తెలంగాణలో ఈసారి జరిగే మున్సిపాలిటీ, కార్పొరేషన్ల ఎన్నికలు రసవత్తరంగా జరగనున్నాయి. మూడు ప్రధాన పార్టీలు గెలుపు గుర్రల వేటలో ఉన్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలలోని మున్సిపాలిటీ చైర్మన్, కార్పొరేషన్ మేయర్లు, డిప్యూటీ మేయర్లు పదవులను తమ వారిని గెలిపించుకునే పనిలో ఉన్నారు. ఇప్పటికే పురపాలికల్లో రాష్ట్రంలోని మొత్తం 52,43,023 లక్షల ఓటరులు ఉన్నారు. ఇందులో మహిళా ఓటర్లు ఎక్కువమంది గలరు. మహిళలు 26,80,014 లక్షల మంది అలాగే పురుష ఓటర్ల సంఖ్య 25,62,369 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించడనికై ఇందులో 640 ట్రాన్స్ జెండర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. రాష్ట్రంలోని మొత్తం 116 మున్సిపాలిటీలలో 2,582 వార్డులలో పోటీ జరుగనుంది. ఏడు కార్పోరేషన్లలో 414 డివిజన్లలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో చైర్మన్ పదవులలో 5 ఎస్టీలకు, ఎస్సీలకు 17, బీసీలకు 17, జనరల్ స్థానాలు 61 రిజర్వ్ చేయబడ్డాయి. మొత్తం మున్సిపాలిటీలలో 50 శాతం మహిళలకు రిజర్వు చేయటం అలాగే మహిళలకు ప్రాధాన్యత ప్రతినిధ్యం పెరిగినది. ఓటర్లు నమోదైన వారిలో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఉన్నారు. అత్యధికంగా కరీంనగర్ కార్పొరేషన్ లో మొత్తం 66 వార్డులకు రాష్ట్రంలో ఎక్కువ వార్డుల కలిగిన కార్పోరేషన్. రాష్ట్రంలోని 2,996 వార్డులలో ఎన్నికలకు ఈసారి కూడా బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ 8,203 పోలింగ్ కేంద్రాల్లో 16,031 బ్యాలెట్ బాక్సులను ఉపయోగించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినది ఎన్నికల నిర్వహణ బాధ్యతలు, సిబ్బందికి ట్రైనింగ్ కూడా పూర్తి చేసినది. అయితే గడువు పూర్తి కానీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం కార్పొరేషన్లు అలాగే ఐదు మున్సిపాలిటీలకు గడువు ముగిసిన అనంతరం ఎన్నికలు జరగనున్నాయి. గత నెలలో జరిగిన గ్రామపంచాయతీ వార్డు, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు స్పష్టమైన ఆధిపత్యాన్ని నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్ నగర్ లలో 90% గెలుపొందడంతో పురపోరులో కూడా గెలుపు కోసం వార్ రూమ్ లలో చర్చలు, వ్యూహాల రచన గెలుపొందే వారికే టికెట్ కేటాయింపులు చేయడంలో తలమునకలై ఉన్నారు. అటు కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో పార్టీ పెద్దలు పర్యవేక్షణలో రసవత్తరంగా ఎన్నికలను పర్యవేక్షిస్తూన్నారు. విద్యావంతులు ఉన్నటువంటి మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో గ్రామపంచాయతీ సర్పంచ్ లు గెలుపొందినంత సులువుగా కాంగ్రెస్ గెలుపోందుతుందో లేదో చూడాలి. ఉద్యోగస్తులు ఇప్పటికీ పి.ఆర్.సి, 5 డి.ఏలు బకాయిలు ఉండడం మొదటి తేదీ నాటికి వేతనాలు ఖాతాలో పడకపోవడం ఉద్యోగస్థులు అసంతృప్తిలో ఉన్నారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం కూడా నిరుద్యోగులలలో అసంతృప్తిగలదు. ఇటీవల ప్రధాన నగరాల్లో వరదల్లో నీటి మునిగిన లోతట్టు ప్రాంతాల్లో ఇల్లు,రోడ్లు,ఆస్తి నష్టం జరగడం వల్ల వీరికి నష్టపరిహారం అందక పాలకపక్షం వైపు ఓటర్లు ముగ్గు చూపుతారో లేదో ఓటర్ల నాడి పట్టడం కష్టం. మరి ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు పలిస్తాయో లేదో. ఈసారి ఆశవాహూలకు తమ వార్డుల రిజర్వేషన్లు చైర్మన్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారికి వ్యతిరేకంగా రిజర్వేషన్లు ఖరారు అవ్వడంతో గందరగోళంలో అసంతృప్తితో ఉన్నారు అలాంటి వారు వ్యక్తిగత ఓటు బ్యాంకు కలిగి ఉండటం. ఈ ఓటర్లు ఎటువైపు ఉంటారోనని పోటి చేసే అభ్యర్థుల ఆందోళనలు వారిని బుజ్జగించే ప్రయత్నాలు తాయిలాలు ఇవ్వడం అదునపు తలనోప్పిగా మారినది. అన్ని మున్సిపాలిటీలలో ఇలాంటి పరిస్థితే కనబడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని మోసం చేసినదని బీసీలు ఇప్పటికే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు మరి బి.సి వర్గ ప్రజలు ఎటువైపు ఉంటారోమరి.

ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలలో అత్యధికంగా భారతీయ జనతా పార్టీకి పట్టణాల్లో ఓటు బ్యాంకు ఉండడంతో ఈ ఉమ్మడి జిల్లాల్లో మున్సిపాలిటీలో ఎక్కువ ఆశలు పెట్టుకుంది. కరీంనగర్ నుండి ఒక్క ఎమ్మెల్యే కూడా భారతీయ జనతా పార్టీకి లేనప్పటికీ ఎక్కువ సెగ్మెంట్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ యం.పీ భాజాపా గెలవడం మరి మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ తీర్పు ఎలా ఉంటుందో. మెదక్, రంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల పరిధిలో భారత రాష్ట్ర సమితికి పట్టు ఉండడం ఇక్కడ ఎక్కువ మున్సిపాలిటీలలో గెలుపొందడానికి వ్యూహాలు రచిస్తున్నది. గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం ఎం.పీ.టీ.సీ, జ.డ్పి.టి.సి ఎన్నికలు నిర్వహిస్తుంది అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం పుర పాలికల్లో ఎన్నికలు నిర్వహించడంతో ఇదొక ఎన్నికల వ్యూహంగా వెళుతున్నది. అన్ని పార్టీలు అసంతృప్తులకు వ్యతిరేక ఓటు బ్యాంకు మారే అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడుతున్నాయి. సిట్టింగ్ స్థానాల్లో మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ మేయర్ పదవుల్ని మళ్ళీ గెలవడానికి భారత రాష్ట్ర సమితి ప్రయత్నంలో కలదు. లెఫ్ట్ కమ్యూనిస్టు పార్టీలు ప్రధాన పాలక పక్షం కాంగ్రెసు పొత్తులో కూటమిగా తమకు బలం ఉన్న ఖమ్మం, నల్గొండలో వార్డులు, కార్పొరేషన్లలలో తమ వారు గెలవడం కోసం కూటమికి మద్దతుగా తెలుపుతుంది.

వ్యాస రచయిత:
డా.తూము విజయకుమార్,
చరవాణి:9492700653

# బీఎంఎస్ రాజకీయ ప్రేరేపిత ఆందోళనలలో పాల్గొనదు

## - రవీంద్ర హిమ్టే కేంద్ర జనరల్ సెక్రటరీ



నర్సాపూర్, జనవరి 31 ( విజన్ ఆంధ్ర ): కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా రాజకీయ ప్రేరేపిత ఉద్దేశ్యాలతో పిలుపునిచ్చిన, 2026 ఫిబ్రవరి 12న జరగబోయే సార్వత్రిక సమ్మెకు భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మద్దతు లో పాల్గొనదని కేంద్ర బీఎంఎస్ జనరల్ సెక్రెటరీ రవీంద్ర హిమ్టే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఎంఎస్ తన వైఖరిని స్థిరంగా చెబుతూ వస్తోంది. నాలుగు కార్మిక కోడ్‌లలో రెండింటికి సంబంధించి తాను లేవనెత్తిన ఆందోళనలకు లోబడి వాటిని స్వాగతిస్తుంది. వేతనాల కోడ్, సామాజిక భద్రతా కోడ్ చారిత్రాత్మకమైనవి, విప్లవాత్మకమైనవని బీఎంఎస్ స్పష్టంగా పేర్కొంది. మిగిలిన రెండు కోడ్‌లలోని కొన్ని నిబంధనలకు సంబంధించినవి 2025 నవంబర్ 13, 21 తేదీలలో కేంద్ర కార్మిక మంత్రితో జరిగిన సమావేశాలలో ఈ సమస్యలను వివరంగా ప్రస్తావించడం జరిగింది. ఈ సమావేశాలలో బీఎంఎస్ లేవనెత్తిన ఆందోళనలను ప్రభుత్వం సముచితంగా పరిష్కరిస్తుందని మంత్రి బీఎంఎస్‌కు హామీ ఇచ్చారు. అదనంగా వివిధ కార్మిక సంబంధిత సమస్యలపై బీఎంఎస్ ప్రభుత్వానికి అనేక ఇతర డిమాండ్లను కూడా సమర్పించింది. ఈ విషయాలను కూడా సముచితంగా పరిశీలించి, పరిష్కరిస్తామని కార్మిక మంత్రి హామీ ఇచ్చారు. ఈ హామీల దృష్ట్యా, కార్మిక కోడ్‌ల అమలు కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లను బీఎంఎస్ స్వాగతించింది. బీఎంఎస్ ప్రభుత్వ నిర్మాణాత్మక కార్మిక అనుకూల కార్యక్రమాలకు స్థిరంగా మద్దతు ఇస్తుంది. అదే సమయంలో కార్మికులను ప్రతికూలంగా ప్రభావితం చేసే విధానాలను గట్టిగా వ్యతిరేకిస్తుంది. వాటిపై అభ్యంతరాలు లేవనెత్తుతుంది. రాజకీయ ప్రయోజనాలను కార్మిక రంగం నుండి దూరంగా ఉంచాలి కాబట్టి బీఎంఎస్ రాజకీయ ప్రేరేపిత ఆందోళనలలో పాల్గొనదు. తదనుగుణంగా 2026 ఫిబ్రవరి 12న జరిగే ఏ సమ్మెకు కూడా బీఎంఎస్ మద్దతు ఇవ్వదు అని అన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..



కుకునూరుపల్లి, జనవరి 31,విజన్ ఆంధ్ర: సిఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ నాయకులు కందూరి ఐలయ్య అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన పర్వీన అనే మహిళకు ఆయన 17500రూపాయల సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంకణాల మల్లేశం, శివ, రాము, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్ జన్మదిన వేడుకలు



నర్సాపూర్ 31జనవరి (విజన్‌ఆంధ్ర)నియోజకవర్గం లోని హత్నూర మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆశన్నగౌడ్ జన్మదిన వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో హత్నూర మీడియా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ తనను గుర్తించి తన దగ్గరికి వచ్చి తనను సన్మానించినందుకు ప్రత్యేకంగా మీడియా మిత్రులకు ప్రతేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో షేర్కంపల్లి సర్పంచ్ మన్య శ్రీనివాస్ నాగభూషణం గౌడ్ జంగా గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పార్క్ కాపాడారు... అభివృద్ధి ఎక్కడ?

## హైడ్రా రక్షణతోనే ఆగిపోయిందా పార్క్ వ్యవహారం?

## నిజాంపేట్ బృందావన్ కాలనీలో మౌలిక వసతుల లేమిపై కాలనీవాసుల శ్రమదానంతో నిరసన




నిజాంపేట్, జనవరి 31 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఉన్న సుమారు 20 గుంటల పార్క్ స్థలాన్ని అక్రమ కబ్జాల నుంచి హైడ్రా అధికారులు రక్షించినప్పటికీ, ఆ తర్వాత పార్క్ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాలనీలోని పార్క్ స్థలం గతంలో అక్రమంగా కబ్జాకు గురవుతుండగా, కాలనీవాసులు ఏకమై పోరాటం చేసి ఏడీ సర్వే చేసేందుకు పట్టుబట్టి సర్వే చేసేంతవరకు పోరాటం చేశారు. సర్వే నివేదిక ఆధారంగా హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో, హైడ్రా అధికారులు స్పందించి పార్క్ స్థలాన్ని కాపాడి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అయితే ఫెన్సింగ్ వరకే పరిమితమై, పార్క్‌ను ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పార్క్‌లో నడక దారులు, పచ్చదనం పెంపొందించడం, చెట్లు నాటడం, లైటింగ్, పిల్లల ఆటస్థలాలు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలంటూ ప్రస్తుత డిప్యూటీ కమిషనర్‌కు ఎన్నిసార్లు వినతులు సమర్పించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కాలనీవాసులు స్వచ్ఛందంగా శ్రమదానం చేపట్టి పార్క్‌ను శుభ్రం చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "ప్రభుత్వ భూమిని కాపాడడం ఎంత ముఖ్యమో, దానిని ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయడం కూడా అధికారుల బాధ్యతే అన్నారు. హైడ్రా రక్షణతోనే పార్క్ వ్యవహారం ఆగిపోవడం దురదృష్టకరం" అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్క్ అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్, ఆకుల సతీష్‌తో పాటు మురళీధర్, ఐఎన్‌వీ సత్యనారాయణ, ఎస్. కామేశ్వర రావు, కొండల్ రావు, జీవన్, రంజన్, శ్రీనివాస్ బమ్మిడి, సతీష్ కట్ట, ఎన్. రవి కిరణ్, వేణుగోపాల్ రెడ్డి, వి. తిరుపతి, వి. సాగర్, టి. చంద్రశేఖర్, ఎన్. సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మల్యాల గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర

వేములవాడ ఆర్‌సి జనవరి 31 (విజన్ ఆంధ్ర) రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో 01-02-2026 ఆదివారం రోజున సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు, నిర్వహించనున్నారు. జాతరకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశముంది. భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని, తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణను స్వీకరించి కృపాకటాక్షాలు పొందాలని నిర్వాహకులు తెలిపారు. జాతరను విజయవంతం చేసేందుకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.



# యూరియా అక్రమాలకు చెక్...

## 'ఫర్టిలైజర్ యాప్' ప్రారంభం

## యూరియా అక్రమాలకు చెక్... 'ఫర్టిలైజర్ యాప్' ప్రారంభం

## వికారాబాద్ జిల్లాలో 5వ విడతగా అమలు

## రైతులకు సులభ బుకింగ్ సౌకర్యం




మర్పల్లి జనవరి 31 (విజన్ ఆంధ్ర):రైతులకు సరైన మోతాదులో యూరియా సరఫరా చేయడం, అక్రమ రవాణా మరియు విచక్షణ రహిత వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ (ఫ్రీజు=ుచూగ్రజు= ాుజుజూ) ను అందుబాటులోకి తీసుకువచ్చిందని మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ శనివారం ప్రకటనలో తెలిపారు. గత నాలుగు విడతలుగా వివిధ జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేసిన ఈ యాప్‌ను, 5వ విడతలో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఈ రోజు ఉదయం నుంచే ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన ఉన్న రైతులు యాప్ ద్వారా నేరుగా బుకింగ్ చేసుకోవచ్చని, అవగాహన లేని రైతులు ఏఈఓలు లేదా గ్రామంలోని విద్యావంతుల సహకారంతో బుకింగ్ చేసుకోవచ్చని శ్రీకాంత్ తెలిపారు. యూరియా బుకింగ్‌కు భూమి రికార్డులకు లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా యూరియా అక్రమ రవాణా, నిల్వల దుర్వినియోగం, అవసరానికి మించిన వినియోగం వంటి సమస్యలను నియంత్రించవచ్చని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చిన్న, సన్నకారు రైతులకు 1--2 విడతల్లో, పెద్ద రైతులకు 3--4 విడతల్లో యూరియా అందజేస్తామని వివరించారు. బుక్ చేసిన 24 గంటల్లో రైతులు యూరియా కొనుగోలు చేయాల్సి ఉంటుందని, నిర్ణీత సమయంలో కొనుగోలు చేయకపోతే బుకింగ్ ఆటోమేటిక్‌గా రద్దవుతుందని తెలిపారు. రద్దైన బుకింగ్‌ను రెండు రోజుల తర్వాత మళ్లీ చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ఈ విధానం ద్వారా యూరియా సరఫరాలో పారదర్శకత పెరిగి, నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ పేర్కొన్నారు.

# బీసీలకు సముచిత స్థానం కల్పించేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమే... మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్..

బోధన్, జనవరి31 (విజన్ ఆంధ్ర) : బీసీ లకు సముచిత స్థానం కల్పించేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అన్నారు. శనివారం బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సమక్షంలో, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల దేవీదాస్, బింగి గంగాధర్ లు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలోనే బీసీ లకు సముచిత స్థానం, సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్మ సతీశ్, బొడ్డు నారాయణ, పట్నంరవి, శ్రీకాంత్, సంతోష్ లు ఉన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

## -- ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

## -- సర్పంచ్ తేజావత్ బాబురావు



కారేపల్లి,జనవరి 31 (విజన్ ఆంధ్ర) : గ్రామంలోని ప్రతి కూలికి ఉపాధి హామీ పనులు లభించేలా చర్యలు తీసుకుంటామని పాత కమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు ఉపసర్పంచ్ స్వాతి అన్నారు. శనివారం సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బోటి తండా గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు.వ్యవసాయ కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న కూలీలందరూ అధిక మొత్తంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొని ప్రభుత్వం కొలతల ప్రకారం పనిచేసినట్లైతే అధిక మొత్తంలో గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు.గ్రామంలో కూలీలందరూ 100 రోజుల పని దినాలను వినియోగించుకోవాలని,అలాగే కూలి ప్రదేశంలో ఫస్ట్ఎయిడ్ కిట్ ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో తేజావత్ శ్రీనివాస్,కొర్ర నాగేశ్వరరావు,బాదావత్ లక్ష్మణ్,మాజీ ఉపసర్పంచ్ సపావట్ రమేష్,మీట్యా, కిరణ్,మంగ్యా ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత పట్టించుకోని పాలకవర్గం





తరిగొప్పుల జనవరి 31 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా తరిగొప్పుల మండలం పోతారం గ్రామం లో 4 వ వార్డ్ లోని మొరిని పట్టించుకునే నాధుడు కరువయ్యారు. పోతారం ప్రధాన రహదారి గుండా ఉన్న ఈ కాలువని(మోరి) పూడిక తీసే గ్రామ సిబ్బంది కరువయ్యారు. మోరీలో నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువ అయింది. మోరి పక్కన ఉన్న ప్రజలు దోమ కాటుకు గురయి మలేరియా, డెంగు వచ్చాయి(వస్తున్నాయి). ఈ విషయమై గ్రామ కార్యదర్శికి పలు మార్లు చెప్పగా, ఈ విషయం గూర్చి పట్టించుకోకపోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇకనైనా గ్రామ సిబ్బంది సహకరించి పరిశుభ్రం చేయాలని స్థానిక ప్రజలు ఆవేదనా వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా కుత్బుల్లాపూర్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, (విజన్ ఆంధ్ర): రాజస్థానీ విశ్వకర్మ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ 290 డివిజన్, జె.కే.నగర్ ప్రాంతంలో విశ్వకర్మ జయంతిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శిల్పకళ, కర్మయోగం, సృష్టి శక్తికి ప్రతీక అయిన విశ్వకర్మ దేవుని జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని నేమిచంద్ జీ, సియారాం జీ, దేవకరణ్ జీ, తేజారాజ్ జీ, నారాయణ్ జీ, సాగర్ జీ, సి.ఎల్. శర్మ జీలు సంయుక్తంగా ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించగా, సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లా రెడ్డి , పార్టీ అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ , హనుమాన్ జీ హాజరై విశ్వకర్మ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విశ్వకర్మ దేవుడు కార్మికులు, శిల్పకారులకు ఆదర్శమని, ఆయన ఆశీస్సులు సమాజమంతటికీ కలగాలని ఆకాంక్షించారు.

సమాజ అభివృద్ధిలో కార్మిక వర్గం కీలక పాత్ర పోషిస్తుందని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ భావి తరాలకు సంస్కృతి విలువలను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రాజస్థానీ విశ్వకర్మ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# రైతులకు సేవలు అందించడంలో ముందంజ...

## సొసైటీ ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారు..

## డీసీసీబీ సీఈఓ నాగభూషణ్..



బోధన్, జనవరి31 (విజన్ ఆంధ్ర) : రైతులకు సేవలు అందించడంలో సొసైటీ సీఈఓ బస్వంత్ రావు ముందంజలో ఉండేవారని, కార్యవర్గం, సభ్యుల, రైతుల సహకారంతో సొసైటీ ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళారని కొనియాడారు. శనివారం బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో సాలూర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బస్వంత్ రావు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. బస్వంత్ రావు విధి నిర్వహణలో తన నిజాయితీ ని చాటుతూ ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. గత 42సంవత్సరాలుగా సహకార రంగంలో సుదీర్ఘ కాలం అంకిత భావంతో సహకార సంఘాలతో పాటు జిల్లా కేంద్రం సహకార బ్యాంకు జిల్లా సహకార శాఖ అభివృద్ధికి సేవలు అందించి సహకార రంగానికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా బస్వంత్ రావు దంపతులకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శశిభూషణ్, ఎంపిడిఓ శ్రీనివాస్, డీసీసీబీ మాజీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారి, సొసైటీ మాజీ చైర్మన్లు అల్లే జనార్దన్, శరత్, రవి, ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, సర్పంచ్ సోక్కం లావణ్య, గ్రామ పెద్దలు ఇళ్లేపు శంకర్, క్లస్టర్ అధికారి రవీందర్, గ్రామస్తులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జి.హెచ్.ఎం.సి కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ సమస్యలపై గళం ఎత్తిన కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, జనవరి 31: (విజన్ ఆంధ్రా) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కార్పొరేటర్ రావుల శేషగిరి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మౌలిక సదుపాయాలు, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి పనులకు దారి తీయనున్నదని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ





**శ్రీ గుంటి రంగనాథ స్వామి రథోత్సవ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు ఆహ్వానించిన**

అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) : అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో జరిగే జనవరి 31 తారీకు నుండి ఫిబ్రవరి 4 తారీకు ఈ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ని ఆలయ కమిటీ సభ్యులు హాజరవ్వాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అయిజ మున్సిపాలిటీ ఎలక్షన్ల ప్రచారంలో కారు జోరు



అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ ఎలక్షన్ల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు. మున్సిపాలిటీ ఎలక్షన్ల సన్నాహాల్లో పార్టీ కార్యకర్తలు వార్డులలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరక,ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు సూచన మేరకు13వ వార్డు కౌన్సిలర్ బి అర్ ఎస్.పార్టీ అభ్యర్థి సియం.సురేష్ ఆధ్వర్యంలో శనివారం 7వ,9వ వార్డులలో ఇంటింటికి తిరిగి గడపగడపకు కారు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. అయిజ మున్సిపాలిటీ ప్రాంతాల్లో పార్టీ నాయకులు వేగవంతమైన కార్యక్రమాలతో ప్రజల మద్దతు కోరుతున్నారు, ఇది కారు జోరు గా పేరొందింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు , కురువపల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ జమ్ములమ్మ వారికి వెండి కిరీటము బహూకరించిన భాను మహేశ్వర్ రెడ్డి

గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచెడులో వేలసిన శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి దేవస్థానంకు శనివారం మెట్టుపల్లె అన్నపూర్ణాదేవి, శివరామిరెడ్డి వారి కుమారుడు భాను మహేశ్వర్ రెడ్డి సుమారు 1కేజి బరువు గల మిశ్రమ వెండి కిరీటము శ్రీ జమ్ములమ్మ అమ్మవారికి సమర్పించారని అలయ కార్యనిర్వహణాధికారి ఆర్. పురెందర్ కుమార్ తెలిపారు.



# శివంపేటలో ఆడపిల్ల పుడితే అండగా ఉంటా

**మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా**



నర్సాపూర్ 31 జనవరి(విజన్ ఆంధ్ర) నియోజకవర్గ పరిధిలోని శివంపేట మండల కేంద్రంలో శనివారం నాడు శివంపేట గ్రామంలో మొన్న జరిగిన స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికలో ప్రముఖ సంఘసేవకులు గౌరవ తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు తన స్వంత నిధులనుండి 15000 పదిహేను వేల రూపాయలు అందిస్తానని తెలియచేసినందున గ్రామానికి చెందిన కర్రే బేబిషాలిని భర్త నవీన్ గార్లకు పుట్టిన ఆడబిడ్డకు గ్రామస్థుల సమక్షములో అందచేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ తన తలిదండ్రుల ఐన పబ్బ స్వరూప పబ్బ రమేష్ గుప్తా గార్ల సూచన నేను గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు పదిహేను వేల ఇండియాన్ బ్యాంక్ బాశీడ్ ఈరోజు అందించడం చాల సంతోషంగా ఉంది ఇట్టి రూపాయలు ఆ అడా పిల్లకు చదువుల నిమిత్తం గాని, పెళ్ళికి గాని భరోసాగా ఉంటదని తెలియజేయడం జరిగింది

అలాగే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని చెప్పడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేష్,ఉప్ప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ నవీన్, గ్రామా అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు కొవ్వూరి యాదగిరి రెడ్డిపల్లి అశోక్ పెద్దగోని శ్రీనివాస్,పెద్దకోలా విక్రమ్,మరియు మాజీ పాలకవర్గం సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం , రామాగౌడ్, వెంకటేష్ వరగంటి రవేష్ పైనం యాదగిరి,అశోక్, గొండ స్వామి, నాగరాజు, జంగం నగేష్ , జంగం సురేష్ , పెద్ద కోల్ల ప్రవీణ్ , పోచయ్య ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్‌తో గ్రామీణ క్రీడలకు ఊపు

## మండల స్థాయి క్రీడలు ఘన ప్రారంభం



మర్పల్లి జనవరి 31 (విజన్ ఆంధ్ర):గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు మండల కేంద్రంలో శనివారం జోరుగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం కార్యాలయ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలను ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్ కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీనివాస్ ,సర్పంచ్ రామేశ్వర్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంతాల యువతకు నూతన ఉత్సాహం కలుగుతోందన్నారు. క్రీడలు కేవలం వినోదానికే కాకుండా యువతను క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, పోటీ భావన వైపు నడిపిస్తాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగడానికి సీఎం కప్ దోహదపడుతుందని తెలిపారు.

, మండల స్థాయిలో క్రీడల నిర్వహణతో యువతలో క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతోందన్నారు. సీఎం కప్ గ్రామీణ క్రీడాకారులకు పెద్ద వేదికగా మారిందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు. విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.

క్రీడల ప్రారంభ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు మోరల్ స్టోరీ సామాగ్రి పంపిణి

**-గాదిగూడ మండల యువ డైనమిక్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మార్శివనే యోగేష్**

గాదిగూడ,జనవరి 31(విజన్ ఆంధ్ర):విద్యార్థునిలలో నైతిక విలువలు పెంపొడించెందుకు లక్ష్యంగా జిల్లా కలెక్టర్ మానస పుత్రిక ఆరోగ్య పాఠశాలకి గాదిగూడ మండల యువ డైనమిక్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మర్శివనే యోగేష్ శనివారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాల 9వ 10వ తరగతి విద్యార్థినిలకు మోరల్ స్టోరీ బుక్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా యువ డైనమీక్ నాయకులు మార్శివనే యోగేష్ మాట్లాడుతూ మోరల్ స్టోరీ బుక్స్ చదువుకోవడం వలన నీతి,నిజాయితీ,స్నేహం,కృతజ్ఞత వంటి విలువలను సులభంగా నేర్చుకోవచ్చని తెలిపారు.కేజీబీవీ విద్యార్థునిలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోరావాలని,సమస్యలను పై అధికారుల దృష్టిలో తీసుకోవెల్లి పరిష్కరించేదుకు కృషి చేస్తాన్నాని అన్నారు.ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు,ఉన్నారు.



## తెలంగాణ మహిళల అండర్ -19 క్రికెట్ జట్టుకు వేముల జనిక్ష ఎంపిక

**-కుత్బుల్లాపూర్ బీజేపీ తరఫున అభినందనలు; భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్ష**



జీడిమెట్ల, జనవరి 31 (విజన్ ఆంధ్ర) : భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ సెక్రటరీగా, జీడిమెట్ల మాజీ జనరల్ సెక్రటరీగా సేవలందించిన వేముల రమేష్ కూతురు వేముల జనిక్ష తెలంగాణ రాష్ట్ర మహిళల అండర్--19 క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గర్వకారణంగా నిలిచింది. ఎన్నో సంవత్సరాల కఠిన సాధన, అంకితభావం, క్రమశిక్షణతో ఈ గొప్ప విజయాన్ని సాధించిన వేముల జనిక్షను కుత్బుల్లాపూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని నాయకులు ఆకాంక్షించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ క్రీడారంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్, హరి తదితరులు పాల్గొని వేముల జనిక్షను అభినందించారు.

# భూభారతి భూసర్వే కార్యక్రమం ప్రారంభం



## పైలట్ ప్రాజెక్టు కాగిత రామచంద్రపురం గ్రామంలో శ్రీకారం

నడిగూడెం,జనవరి 31 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి భూసర్వే కార్యక్రమం సూర్యాపేట జిల్లా నడిగూడెంమండల పరిధిలోని పైలట్ ప్రాజెక్టు గ్రామమైన కాగిత రామచంద్రపురంలో జిల్లాలోనే మొదటగా శనివారం అధికారికంగా ఏడి నరసింహా రెడ్డి ప్రారంభించారు.

అనంతరం నిర్వహించిన రైతుల అవగాహన సభలో ఆయన మాట్లాడుతూ, భూభారతి భూ సర్వే ద్వారా గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల సరిహద్దులు,విస్తీర్ణం,భూ హక్కుల వివరాలు సమగ్రంగా,ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈసర్వే కార్యక్రమం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భూరికార్డులు మరింత పారదర్శకంగా, నమ్మదగినవిగా మారతాయని పేర్కొన్నారు. గ్రామ రైతులు,ప్రజలు సర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని,తమ భూములను సర్వే చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ మాట్లాడుతూభూభారతి భూసర్వే కార్యక్రమం ద్వారా భూపరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని,ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తహసీల్దార్ రామకృష్ణారెడ్డి మరియు మండల సర్వేయర్ సరిత భూభారతి భూసర్వే విధానం,అమలు ప్రక్రియ, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా వివరించారు.సర్వే ప్రక్రియను అధికారులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తారని,ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కోదాడ డీఐ ముత్యా నాయక్, గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య,ఆర్ఐ లు గోపి,మన్సూర్ అలీ,జిపిఓ నరసింహారావు,కార్యదర్శి అనిల్,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది, గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

# సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులను పూర్తి చేస్తా....

## నార్ని శ్రీనివాస్ రావు

నడిగూడెం,జనవరి 31 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి భూసర్వే కార్యక్రమం సూర్యాపేట జిల్లా నడిగూడెంమండల పరిధిలోని పైలట్ ప్రాజెక్టు గ్రామమైన కాగిత రామచంద్రపురంలో జిల్లాలోనే మొదటగా శనివారం అధికారికంగా ఏడి నరసింహా రెడ్డి ప్రారంభించారు.

అనంతరం నిర్వహించిన రైతుల అవగాహన సభలో ఆయన మాట్లాడుతూ, భూభారతి భూ సర్వే ద్వారా గ్రామ పరిధిలోని వ్యవసాయ భూముల సరిహద్దులు,విస్తీర్ణం,భూ హక్కుల వివరాలు సమగ్రంగా,ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈసర్వే కార్యక్రమం ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భూరికార్డులు మరింత పారదర్శకంగా, నమ్మదగినవిగా మారతాయని పేర్కొన్నారు. గ్రామ రైతులు,ప్రజలు సర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని,తమ భూములను సర్వే చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ మాట్లాడుతూభూభారతి భూసర్వే కార్యక్రమం ద్వారా భూపరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుందని తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని,ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తహసీల్దార్ రామకృష్ణారెడ్డి మరియు మండల సర్వేయర్ సరిత భూభారతి భూసర్వే విధానం,అమలు ప్రక్రియ, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా వివరించారు.సర్వే ప్రక్రియను అధికారులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తారని,ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కోదాడ డీఐ ముత్యా నాయక్, గ్రామ సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య,ఆర్ఐ లు గోపి,మన్సూర్ అలీ,జిపిఓ నరసింహారావు,కార్యదర్శి అనిల్,సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది, గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

# సేవాలాల్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

## తహసిల్దార్‌కు గిరిజన నాయకుల వినతిపత్రం



మర్పల్లి జనవరి 31 (విజన్ ఆంధ్ర ):లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు స్థలం కేటాయించాలని మండలంలోని వివిధ గిరిజన తండాల నాయకులు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయా తండాల సర్పంచులు, ఉపసర్పంచులు, గిరిజన నాయకులు మాట్లాడుతూ, గిరిజన తెగలను గుర్తించి వారి జీవన విధానాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మండల కేంద్రంలో ప్రతిష్ఠించేందుకు తక్షణమే అనువైన స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరికీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాల గుర్తుగా సేవాలాల్ మహారాజ్ విగ్రహం నిలవాలని, దీనివల్ల గిరిజన యువతలో ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనుల చరిత్రకు తగిన గౌరవం దక్కుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ రామచందర్, గోపాల్ నాయక్, రమేష్, పిరియా నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మిషన్ 10వ తరగతి' అను పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' అను పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆవిష్కరించారు. శనివారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఏజియం సతీష్ చంద్ర,గద్వాల్ బ్రాంచ్ మేనేజర్ బుచా రెడ్డి,సిబ్బంది రామానుజన్, వినోద్ కుమార్ ఈడియం శివ, తదితరులు పాల్గొన్నారు.

# కొక్కో క్రీడల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ




నారాయణఖేడ్ జనవరి 31 (విజన్ ఆంధ్ర): నారాయణఖేడ్ నారాయణఖేడ్ మండల పరిధిలోని తహసీల్దార్ మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడాపోటీల్లో నెక్సస్ టెక్నో స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. కొక్కో విభాగంలో పాఠశాల విద్యార్థినులు ప్రథమ స్థానం, విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌కుమార్ చారి మాట్లాడుతూ, మండల స్థాయిలో విద్యార్థులు ఇలాంటి ప్రతిభను కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల, పీఈటీ వంశీ, గీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రత్యేక పశు వైద్య శిబిరాలు

బోధన్,జనవరి31 (విజన్ ఆంధ్ర) : పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాల కోరుట్ల పశు వైద్య, పశుసంవర్ధక శాఖ నిజామాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్స్ బోధన్ డివిజన్ వారి సహకారంతో జాతీయ సేవ పథకంలో భాగంగా నిపుణులైన అధ్యాపక బృందం, పశు వైద్యులు నేటి నుండి నుండి 7 ఫిబ్రవరి వరకు వారం రోజుల పాటు బోధన్ డివిజన్ లోని వివిధ గ్రామాలలో ప్రత్యేక పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో ప్రతిరోజు ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు వైద్య పరీక్షలు చేపట్టానున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 ఉదయం 7:00 కు పట్టణంలోని ఏక చక్ర సేవాసమితి గోశాలలో కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం.ఉదయకుమార్ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ పివిఎన్ఆర్టి విజ్ హైదరాబాద్, గౌరవ అతిథులుగా లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ బసవేశ్వర్ రావు, డాక్టర్ గంగాధరయ్య డివిఏహెచ్వో నిజామాబాద్, డాక్టర్ ఎం శ్రీనివాస్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ కోరుట్ల విచ్చేస్తున్నారన్నారు.

# ప్రజల కోసం పరితపించే నాయకుడు కృష్ణారెడ్డి

## సంస్మరణ సభలో సీపీఎం,బీఆరఎస్ నేతలు



కారేపల్లి,జనవరి 31(విజన్ ఆంధ్ర) : ప్రజల కోసం పరితపించే నాయుడు దాచేపల్లి కృష్ణారెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,బీఆరఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధులు అన్నారు.కారేపల్లి మండలం గాదెపాడుకు చెందిన దాచేపల్లి కృష్ణారెడ్డి ఇటివల గుండెపోటుతో మృతి చెందారు.అయన సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఈసభలో నాయకులు మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉండే కల్మషం లేని వ్యక్తి అని కొనియాడారు.గాదెపాడు ప్రాంత ప్రజలకు ఏ సమస్య వచ్చినా దాని పరిష్కారంకోసం పట్టుబట్టి పని చేసేవారన్నారు.రైతాంగ సమస్యలపై ముందుడి పోరాటాలు నెరిపారని,చేపల సోసైటీ అభివృద్ధి కోసం పని చేశారన్నారు.కృష్ణారెడ్డి మృతి ఆయన కుటుంబానికే కాక ఈప్రాంతానికి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ,కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర,మాజీ జడ్పీటీసీలు ముత్యాల సత్యనారాయణ, బానోత్ దేవ్లానాయక్,ఉన్నం వీరందర్,వాంకుడోత్ జగన్, సీపీఐ(ఎం) నాయకులు కేసగాని రామ్మూర్తి,ఎండి ఇస్మాయిల్,కొండబోయిన ఉమావతి, తుమ్మోజు రామ్మూర్తి,తలారి దేవప్రకాశ్,గడిపర్తి వీరభద్రరావు, కేలోత్ సూర్యకుమార్,నాగళ్ళ శ్రీనివాసరావు, కేసగాని ఉపేందర్ రావు,పోతర్ల నాగేశ్వరరావు, నానబాల మల్లయ్య,బీఆరఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు,ముత్యాల వెంకటప్పారావు, దారావత్ మంగీలాల్,హన్మకొండ రమేష్,కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో శ్రీ మంగళ శక్తిపీఠం

## శివ లింగం ప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవం

## న్యాసపూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహణ

మర్పల్లి జనవరి 31 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో నీ సిరిపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ మంగళ శక్తిపీఠం-వెంకట గిరి శివ లింగం ప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం న్యాసపూర్వక రుద్రాభిషేకం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని పూజ శ్రీ అష్ట తీర్థ స్వామి వారు తమ భక్త బృందంతో కలిసి ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచి వేదమంత్రోచ్చారణల నడుమ అభిషేక కార్యక్రమాలు కొనసాగాయి. శివలింగానికి పంచామృతాలు, గంగాజలంతో రుద్రాభిషేకం నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఓంకార నాదంతో మార్మోగింది. న్యాస విధానంతో శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా అష్ట తీర్థ స్వామి వారు మాట్లాడుతూ, మంగళ శక్తిపీఠంలో నిర్వహించే పూజలు భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, శుభఫలితాలను ప్రసాదిస్తాయని అన్నారు. ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా చేపట్టిన ఈ రుద్రాభిషేకం సకల శ్రేయస్సులకు దోహదపడాలని ఆకాంక్షించారు.

కార్యక్రమానికి సిరిపురం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించారు.

ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రానున్న రోజుల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# హడలెత్తిస్తున్న కోతుల బెడద ...

## సర్పంచుల చొరవతో కోతుల బెడద విముక్తికై ప్రణాళిక...



కారేపల్లి,జనవరి 31(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో కొంతకాలంగా ప్రజలను, రైతులను తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కోతుల కారణంగా పంట నష్టం, ఇళ్లలోకి చొరబాటు, చిన్నారులు-వృద్ధుల పై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తుల నుంచి నూతల సర్పంచులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలోభాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలల్ గుట్టకిందిగుంపు సర్పంచ్ రాఘవులు పొలంపల్లి సర్పంచ్ హేమలత ఉసిరికాయలపల్లి సర్పంచ్ వరలక్ష్మిల ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కోతలను ఏ విధంగా కట్టడి చేయాలనే ప్రధాన సమస్యపై పరిష్కారం దిశగా సర్పంచుల సమావేశం జరిగింది.గ్రామాల నుండి అడవులకు తరిమె విదంగా ఉమ్మడి ప్రణాళికతో చుట్టూ ఉన్న గ్రామ పంచాయితీల సర్పంచ్ లతో కలిసి, పనిచేయనున్నట్టు వారు తెలిపారు.ముందుగా గ్రామాలలో ప్రజలు తమ ఖాళీ ప్రదేశాలలో ఉన్న పిచ్చి ముళ్ళ పొదలను తొలగించుకోవాలని అవి వాటికీ స్థావరాలుగా మారొద్దని అన్నారు.ప్రజలు పాలకవర్గానికి సహకరించి కోతుల బెడద నుండి విముక్తి పొందాలని సూచించారు.ఈ సమావేశంలో భాగ్యనగర్ ఉపసర్పంచ్ జి.భిక్కులాల్,వార్డ్ సభ్యులు,వి.గాంధీ,పంచాయితీ కార్యదర్శులు,అనిల్ కుమార్,రవికుమార్, నారాయణరావు,కాంగ్రెస్ నాయకులు భీముడు,రాజు,షబ్బీర్,నగేష్,రాంబాబు,గోల్య తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ డివిజన్ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ

## కాలనీ నాయకులతో సమావేశమైన కార్పొరేటర్ కే.ఎం. గౌరిష్ -- భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు

కుత్బుల్లాపూర్, జనవరి 31 (విజన్ ఆంధ్ర): 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై స్థానిక కార్పొరేటర్ కే.ఎం. గౌరిష్ విస్తృత స్థాయి చర్చ నిర్వహించారు. నేడు నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కాలనీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొని తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా గౌరిష్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, ఇంకా మిగిలిన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని వేగంగా పరిష్కరిస్తామని తెలిపారు.



అలాగే ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి కాలనీ నాయకుడు బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. సమావేశంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ బలోపేతం, ప్రజలతో మరింత దగ్గరగా ఉండే విధానాలపై కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. కుత్బుల్లాపూర్ డివిజన్లో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గౌరిష్ పిలుపునిచ్చారు.

ఈ సమావేశం డివిజన్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే విధంగా సాగిందని కాలనీ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపై కార్పొరేటర్ చూపుతున్న చొరవ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.




## దుండిగల్ సర్కిల్‌లో ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం

### -246 కుక్కలకు ఉచిత టీకాలు

### - 8 కుక్కలు ఏబీసీ సెంటర్‌కు తరలింపు

దుండిగల్, జనవరి 31 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో, బ్లూ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో బౌరంపేట వార్డు పరిధిలో వీధి కుక్కలు మరియు పెంపుడు కుక్కల కోసం ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 246 కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సినేషన్ టీకాలు అందజేశారు. అదేవిధంగా, ఆరోగ్య సంరక్షణ అవసరమున్న 8 కుక్కలను ఏబీసీ (ఆనిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్‌కు తరలించారు. అక్కడ ఆయా కుక్కలకు స్టెరిలైజేషన్‌తో పాటు అవసరమైన వ్యాక్సినేషన్ చికిత్సలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ,"ప్రజారోగ్య పరిరక్షణతో పాటు జంతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ వెటర్నరీ డాక్టర్ డాక్టర్ శైలజ, బ్లూ క్రాస్ సొసైటీ మేనేజర్ కుమారి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పెంపుడు కుక్కలకు టీకాలు వేయించుకోవడం విశేషం.

## అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

పెన్ పహాడ్, జనవరి 31 ( విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని గాజుల మల్కాపురం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతాల వెంకట్రాంరెడ్డి, ఉపసర్పంచ్ సొంటి ఆంజనేయులు, చైర్మన్ బండి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్, బండి రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బిసిసిఎల్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో శ్రీ మల్లన్న స్వామి జాతర ఏర్పాట్లపై ఒగ్గు పూజారులతో చర్చ

### ఒగ్గు పూజారులకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్, జనవరి 31 (విజన్ ఆంధ్ర); నిజాంపేట్ ప్రాంతంలో వెలసిన శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహించనున్న జాతర కార్యక్రమ ఏర్పాట్లపై ఒగ్గు పూజారులతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. జాతరను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా సమగ్రంగా మాట్లాడారు.

ఈ సందర్భంగా కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఒగ్గు పూజారులకు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక గౌరవం అందజేశారు. శైవ సంప్రదాయ పరిరక్షణలో ఒగ్గు పూజారుల పాత్ర ఎంతో విశిష్టమైనదని, శ్రీ మల్లన్న స్వామి జాతరలో వారి సేవలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో, సంప్రదాయ విలువలను కాపాడుతూ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## విజన్ ఆంధ్ర 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి....

### ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడములో ముందున్నదని.......



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి01(విజన్ ఆంధ్ర); నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని సాగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు. జయవీర్ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి. లింగారెడ్డి చేతుల మీదుగా శనివారం రోజున విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్ ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో విజన్ ఆంధ్ర దిన పత్రిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తేవడములో ముందున్నదాన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టే ప్రధాన స్తంభాల్లో మీడియా ఒకటని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రాంతంలో ప్రజల యొక్క ప్రతి సమస్యను వెతికితీస్తూ అధికారుల దృష్టికి తీసుకురావడంలో విజన్ ఆంధ్ర ముందున్నదని సామాన్య ప్రజల గొంతుక అయిందని కొనియాడారు. ఈ సందర్భంగా విజన్ ఆంధ్ర యజమాన్యానికి జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో మీడియా ముందుండాలని ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకువెళ్లేలా పత్రికలు పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మండలం మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,త్రిపురారం మండలం మాజీ జడ్పిటిసి భాస్కర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి,నిమ్మనాయక్ తండ సర్పంచ్ బాబు.రమావత్,నాగార్జునసాగర్ విజన్ ఆంధ్ర ఇంచార్జ్ రమావత్.శోభన్ బాబు, కుమార్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సాపూర్ 31 జనవరి (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ కేంద్రమైన పోలీస్ స్టేషన్లో శనివారం నాడు ఎస్సై శ్రీధర్ రెడ్డి. ఆధ్వర్యంలో కేవీపీఎస్. నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం హత్నూర గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో కూడా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపియస్ హత్నూర మండల నాయకులు.కే శేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం అంటే క్యాలెండర్ మార్పు మాత్రమే కాదు ఆలోచనల పరిణామంలో కూడా మార్పు రావాలి ప్రతి ఒక్కరు మహనీయుల బాటలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుకుంటూనాన్ను. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కే.నాగేష్ ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పొట్లగళ్ల ప్రవీణ్. తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ అధ్యక్షులు. మీనంపల్లి శ్రీశైలం నాయకులు కే వంశీ. రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కేతకి సంగమేశ్వర జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

### అధికారులతో సమన్వయ సమావేశం

జహీరాబాద్ జనవరి 31 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శ్రీ కేతకి సంగమేశ్వర జాతర నిర్వహణకు సంబంధించి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 11 (బుధవారం) నుండి 19 (గురువారం) వరకు జరగనున్న జాతరను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో జానకిరామ్, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా పాల్గొన్నారు. జాతర సందర్భంగా భద్రత, శాంతిభద్రతలు, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు మహిళలు, పిల్లల భద్రతకు ప్రత్యేక బృందాలను నియమించాలని, గుమిగూడే ప్రాంతాల్లో క్యూలైన్లు ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతరలో పాల్గొనే భక్తులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు




తాత్కాలిక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అంబులెన్సులు, అత్యవసర ఔషధాలు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలను నివారించేందుకు ఫైర్ ఇంజిన్లు సిద్ధంగా ఉంచి, వంటశాలలు, విద్యుత్ కనెక్షన్లు, గ్యాస్ సిలిండర్ల వినియోగంపై కఠిన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను తనిఖీ చేసి స్ట్రీట్ లైటింగ్ సరిపడా ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి, ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికతో పాటు అత్యవసర వాహనాలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు అనౌన్స్‌మెంట్ సిస్టమ్, దారి సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని, తప్పిపోయిన పిల్లల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జహీరాబాద్ డీఎస్పీ సైద్ నాయక్, ఆలయ ఈవో రుద్రప్ప, స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీఓ సుజాత, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శామ్ సుందర్, సీఐ హనుమంతు, ఎస్ఐ క్రాంతి కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఆంధ్ర దిన పత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన...సర్పంచ్‌లు



నేరడిగొండ, జనవరి 31, ( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో... ఎమ్మెల్యే నివాసంలో... ఎమ్మెల్యే ఆదేశాల మేరకు... మండలంలోని బంధంరెగడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బర్దవల్ జీవన్ మరియు వాడుర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్...లు విజన్ ఆంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించారు... ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల విజన్ ఆంధ్ర దిన పత్రిక విలేఖరి నాందేవ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపల్ బరిలో అశ్విని శ్రీనివాస్

## 3 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా జోరుగా ప్రచారం

## 3వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 31 : రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది దీంతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది. ఈ సందర్భంగా ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరఫున చిదురాల అశ్విని శ్రీనివాస్ పోటీ చేస్తున్నారు.మున్సిపల్ రాజకీయాల్లో అశ్వినిశ్రీనివాస్ తనదైన శైలిలో ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో అశ్వినికి మంచి పేరు ఆదరణ ఉండటంతోవార్డు సమస్యలపై అవగాహన ఉందన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడిందని, అశ్వినిశ్రీనివాస్ కు అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అశ్వినిశ్రీనివాస్ కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు..కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్



అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మునిసిపాలిటీ నుంచి 20 మంది బి ఆర్ఎస్ నాయకులు ,బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ ఎండీ ఇంతియాజ్ అలీ, తెలుగు సంఘం మండల అధ్యక్షుడు తెలుగు మద్దిలేటి, చిన్న ముక్తర్, ప్రేమ్ దాస్, జయన్న,స్వాతి రజనీ,జమ్మన్న, మరియు మైనార్టీ సభ్యులు , అబ్బాస్ అలీ, ఖాసిమీయ,తదితరులు శనివారం బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింధి. వీరికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో భాగ్యనగర్ వార్డులో పౌర హక్కుల దినోత్సవం...

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న...

## -జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణంలోని స్థానిక భాగ్యనగర్ వార్డులో శనివారం "పౌర హక్కుల దినోత్సవం" నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అయిండ్ల శశికాంత్, మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిమ్న వర్గాల ప్రజలు తమ హక్కులు, సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చదువు, వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమస్యలను వెల్లడించేందుకు వెనుకాడవద్దని తెలిపారు. అనంతరం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుంటామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు యెజ్వెందర్, శశికళ, నాయకులు సిడాం రామకిష్టు, గంగాదేవి, ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఓటర్ వివరాలు ఆన్ లైన్ లో తెలుసుకునే అవకాశం జిల్లా కలెక్టర్ బియం సంతోష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లాలోని 4 పురపాలక ఓటర్లకు తమ ఓటు ఏ వార్డులో, ఏ పోలింగ్ స్టేషన్ లో ఉందో సులభంగా తెలంగాణ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ వెబ్సైట్ ద్వారా తక్షణమే తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ సదుపాయం ముఖ్యంగా పట్టణ ప్రాంతాల ఓటర్లకు ఉపయోగకరంగా ఉండనుంది.

ఈ సౌకర్యం కింద జిల్లా లోని గద్వాల మున్సిపాలిటీ, ఐజ మున్సిపాలిటీ, వడ్డేపల్లి మున్సిపాలిటీ, ఆలంపూర్ మున్సిపాలిటీ చెందిన ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

https://tsec.gov.in/voterSlipUlb.do

# హామీల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం

## - దృష్టి మళ్లించేందుకే సిట్ డ్రామాలు : బిఆర్ఎస్

## కేసీఆర్‌పై సిట్ విచారణ ప్రజాస్వామ్య విరుద్ధం -- కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ నేతల ఆగ్రహం

కుత్బుల్లాపూర్ , జనవరి 31 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజల దృష్టిని మళ్లించే దురుద్దేశంతో గత రెండేళ్లుగా దొంగ నాటకాలకు పాల్పడుతోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జిహెచ్ఎంసీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ దొంగ నాటకాలలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ నాయకుడు, అపర భగీరథుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావుని "సిట్ విచారణ" పేరుతో వేధించడం అన్యాయమని, ప్రజాస్వామ్య విరుద్ధమని షాపూర్‌నగర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఖండించారు.

రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పిదాలను దాచిపెట్టేందుకు కోల్ మాఫియాకు సంబంధించిన కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలనే ఉద్దేశంతోనే సిట్ విచారణకు తెరలేపిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేసినప్పటికీ, ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగా ఒకరి తర్వాత ఒకరికి నోటీసులు జారీ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మేడారం సమ్మక్క--సారక్క వద్ద క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సిట్ అధికారులు దొంగచాటుగా కేసీఆర్ నివాసానికి వెళ్లి గోడపై నోటీసులు అతికించడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. పాలనను గాలికి వదిలేసి, లా అండ్ ఆర్డర్‌ను నిర్వీర్యం చేస్తూ, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నిమగ్నమై 'ఫోర్ సిటీ' పేరుతో ఉన్న భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించి లక్షల కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అనుకూలంగా వ్యవహరిస్తూ, గ్రేటర్ హైదరాబాద్ విస్తరణ పేరుతో భవిష్యత్తులో హైదరాబాద్‌ను యూనియన్ టెరిటరీగా మార్చే కుట్రలో భాగంగానే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజక యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్

తెలకపల్లి, జనవరి 31 (విజన్ ఆంధ్ర)జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శనివారం తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సోషల్ సబ్జెక్ట్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి రానున్న పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని, అన్నారు,మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని సూచించారు. చిన్న ముద్దునూరు ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

# సైబర్ నేరలపట్ల అప్రమత్తంగా ఉండాలి- బోథ్ సీఐ గురుస్వామి



బజార్హత్నూర్, జనవరి 31, (విజన్ ఆంధ్ర) సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లా బజార్ హతన్నూర్ మండలం పిప్రి గ్రామమలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురుస్వామి, బజార్ హతన్నూర్ ఎస్ ఐ సంజయ్ అవగాహన సదస్సు నిర్వహించారు.... ఈ సందర్భంగా సి. ఐ. మాట్లాడుతూ..... నకిలీ వెబ్సైట్లు, సోషల్ మీడియాలో వచ్చే లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు డయల్ చేయాలని కూడా తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా, బలమైన పాస్వర్డ్లను ఉపయోగించడం, వాటిని ఎప్పటికప్పుడు మార్చడం ముఖ్యం. అలాగే, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిళ్ళు, సందేశాల్లోని లింక్లను నమ్మకండి. మీ వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. సైబర్ నేరాలకు గురైనట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ వారు అన్నారు.. వారితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మురళి మోహన్, మాజీసర్పంచ్,కవిత రాఘన్ రెడ్డి,ఏనుగు లక్ష్మారెడ్డి, అడెల్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దోమకొండలో అంగరంగ వైభవంగా ఐదు రోజుల ఊర పండగ..

- శనివారం కొలుపుల తల్లి గ్రామ పర్యటన..
- ఘనంగా సార్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..
- దోమకొండ బూర్జు వద్ద జన జాతర..

కామారెడ్డి జిల్లా ప్రతినిధిజనవరి 31 (విజన్ ఆంధ్ర); కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఈ నెల 30న ప్రారంభమైన దోమకొండ ఊర పండగ ఐదు రోజుల పండగ జన జాతరతో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దోమకొండ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఐదు రోజుల ఊరపండగ కు చుట్టుముట్టు ప్రాంతాల వారు తండోపతండాలుగా హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తున్నారు. గ్రామంలోని చరిత్ర కలిగిన దోమకొండ బుర్జుకోట తో పాటు ఊరడమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, అగ్రహారం పోచమ్మ, , పెద్దమ్మ, దుర్గమ్మ , కట్ట మైసమ్మ ల ఆలయాల వద్ద భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఆలయాల వద్ద రంగురంగుల విద్యుత్ దీపాలతో సకల సౌకర్యాలు కల్పిస్తూ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఐదు రోజులు నిర్వహించే ఊర పండగకు ప్రత్యేక ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. కొలుపుల తల్లి గ్రామ పర్యటన సందర్భంగా డప్పు వాయిద్యాలతో పాటు పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యములతో అంగరంగ వైభవంగా కనులవిందుగా కార్యక్రమాలు చేపట్టారు. దోమకొండ బూర్జ వద్ద సార్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. దోమకొండ బూర్జు చెక్కుచెదరని రాతితో కట్టిన చరిత్ర కలిగిన కట్టడాలను చూసి భక్తులు సందర్శిస్తున్నారు. దోమకొండలో జాతర తలపిస్తుంది. ఫిబ్రవరి 1న తల్లికి రంగం, గావు, గ్రామం వదిలి పొలిమేరలలో వనభోజనాలు చేయడం, 2న ఊరడమ్మకు చేయడం, 3న కట్ట మైసమ్మ కు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కుల సంఘాలతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమ్మవార్లను దర్శించుకున్న మాజీ పిఎసిఎస్ చైర్మన్

పెన్ పహాడ్, జనవరి 31( విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని గాజుల మల్కాపురం సమ్మక్క సారక్క అమ్మవార్లకు చీదేళ్ల మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి శనివారం సమ్మక్క సారక్క అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట సర్పంచ్ నాతాల వెంకటరాంరెడ్డి, చైర్మన్ బండి మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పనులు జరగాలని, ప్రజలకు నష్టం కలగవద్దని మాత్రమే సైలెంటుగా ఉన్నా!

- సీఎం రిలీఫ్ ఫండ్ ఒక్కొక్క చెక్కు ఇవ్వడానికి రూ.2 వేల నుంచి రూ.5 వేలు తీసుకుని ఇస్తున్నారు?
- ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 31(విజన్ ఆంధ్ర)
కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలపై కీలక విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ తాను కామారెడ్డి మున్సిపాలిటీలో గత రెండేళ్ళుగా అవినీతి జరగనివ్వడం లెదు అన్నారు.గత పాలకుల హయాంలో మున్సిపాలిటీలో భారీగా అవినీతి జరిగింది.టెండర్ల పేరిట ఉచితంగా పంపిణీ చేయాల్సిన నీటికి మున్సిపాలిటీలో బిల్లులు తీసుకున్నారు.చేయని పనులు చేసినట్టు, వేసిన రోడ్లపై మళ్ళీ రోడ్లు వేస్తూ గత పాలకులు మున్సిపాలిటీని 70 కోట్ల అప్పుల ఊబిలోకి మార్చారు.నేను గెలిచిన రెండేళ్లలో ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రజల నుంచి రావలసిన పన్నుల ద్వారా రూ. 30 కోట్ల అప్పుల భారం తగ్గించాను. ఇంకా రూ. 40 కోట్ల అప్పు ఉంది. కామారెడ్డి పట్టణంలో వరదలు వస్తే ప్రభుత్వానికి రూ.10 కోట్ల ప్రతిపాదనలు పంపితే రూ.కోటి మాత్రమే మంజూరు చేశారు. 2022 సంవత్సరంలోనే అమృత్ 2.0 స్కీం కింద గత ప్రభుత్వమే 83 కిలోమీటర్ల పైప్ లైన్ కోసం రూ. 93 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఇప్పటివరకు సగానికి పైగా పనులు పూర్తయ్యాయి.
ఆ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిస్తూ తానే మంజూరు చేస్తానని షబ్బీర్ అలీ చెప్పుకుంటున్నారు.
మాజీ సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తారని 93 కోట్ల ప్రొసీడింగ్ ఇచ్చారు.టుఫిడ్ కో ద్వారా గతంలో మాజీ ఎమ్మెల్యే రూ. 23.50 కోట్ల నిధులు మంజూరు తెచ్చారు.నాటి రోడ్లను మార్పులు చేసి కొత్తగా మంజూరు తెచ్చి తావే తెచ్చామని చెప్పుకుంటున్నారు.యూఐ డి ఎఫ్ కింద 18.70 కోట్లు ఈ ప్రభుత్వం మంజూరు చేసింది.. వచ్చిన నిధులతో ప్రజలకు ఉపయోగపడేలా నేను చేసిన ప్రతిపాదనలు ఇతర పనులకు మళ్లిస్తే మళ్ళీ వెళ్లి గొడవ చేస్తే రివైజ్ చేసి పంపితే టెండర్ కూడా అయింది.ఎమ్మెల్యే ఎక్కడున్నాడు.. ఏం చేస్తున్నాడు అని మాట్లాడుతున్నారు.
తాను చేసిన పనులు గొప్పలు చెప్పుకోవడం లేదని, అలా చెప్పుకుంటేనే ఉన్నట్టా,



నలుగురిని వెంటేసుకుని, నాలుగు కార్లలో తిరిగితేనే పని చేసినట్టా,సర్వే నంబర్ 6 లో కబ్జాలను తొలగించి రైతులకు అందుబాటులోకి తెచ్చాం.
– ఆ కబ్జాల వెనక లేని లీడర్ లేదు.
రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సబ్ లైటింగ్ ఏరియా, మూడు ఫ్లై ఓవర్ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారు.కామారెడ్డికి వచ్చే రింగ్ రోడ్డు ఎక్కడ అనేది చెప్తే అమాయక రైతులను రింగు రోడ్డులో భూమి పోతుందని తక్కువ ధరకు భూములు కొనే అవకాశం ఉందని ఎక్కడ రోడ్డు వేసేది చెప్పడం లేదు.
దానికి సంబంధించిన డిపిఆర్ కూడా కేంద్రానికి ఇవ్వడం జరిగింది.. వెరిఫికేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది,రైల్వే మడిగెల తొలగింపు కోసం మూడు నోటీసులు జారీ అయ్యాయి.. ఇంచార్జి మంత్రి వద్దకు వెళ్లి మడిగెలు ఎక్కడికి పోకుండా చేసానని చెప్పుకుంటున్నారు.మున్సిపల్ ఎన్నికల వరకు ఆగాలని, ఎన్నికల తర్వాత పాలకవర్గం నిర్ణయం తీసుకుంటుందని ఇంచార్జి మంత్రి తెలిపారు.కామారెడ్డిలో ఏ కార్యక్రమం అయినా సమాచారం ఇవ్వకుండా చేస్తున్నారు. ఇంచార్జి మంత్రి ఉన్నారు కదా.. ప్రభుత్వం తమదే కదా అని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు.
– సమయానికి అడిషనల్ కలెక్టర్ తో ఫోన్ చేయిస్తున్నారు
పనులు జరగాలని, ప్రజలకు నష్టం కలగవద్దని మాత్రమే సైలెంటుగా ఉన్నా! ఫలితంగా కేబుల్ చెడిపోయి 20 రోజులు కరెంట్ లేకుండ పోయింది.కొత్త కేబుల్ వేయాలంటే రూ. 80 లక్షలు కావాలి. నామమాత్రంగా చేయించాలంటే రూ. 8 లక్షలు అవసరం.దానికోసం అధికారులతో మాట్లాడి చేయించేసరికి 20 రోజుల సమయం పడితే ఎమ్మెల్యే ఎక్కడున్నాడు అని అడిగారు.మున్సిపల్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నాము, విద్యుత్ బకాయిలు చెల్లించాము.. కార్మికులకు ప్రతి నెల జీతాలు ఇస్తున్నాము.మున్సిపాలిటీకి ఏడాదికి రూ. 18 కోట్ల ఖర్చు ఉంటే ఆదాయం మాత్రం రూ. 6 కోట్లు మాత్రమే ఉంది.
కామారెడ్డి అభివృద్ధి చెందినపుడల్లా పైసలు వచ్చే పనులే చేపట్టారు.
గతంలో లే ఔట్లు ఇవ్వడానికి ఎకరానికి రూ.లక్ష వసూలు చేసేవారు.. ప్రస్తుతం వెయ్యి ఎకరాలు రూపాయి లేకుండా లే అవుట్లు చేయించాము.మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే చైర్మన్ ఒక్కరేనని, ఒక పార్టీ గెలిస్తే నలుగురు చైర్మన్లు.. మరొక పార్టీ గెలిస్తే తాత, కొడుకు, మనవడు, తాత తమ్ముడు అందరు చైర్మన్లే,రోడ్డు విస్తరణ కోసం నా ఇల్లు కూల్చేసుకుని క్యాంప్ ఆఫీసులో తాను ఉంటున్నా,మసీదు వాళ్ళ కూడా జరగడానికి రెడీగా ఉన్నారు.. రాజకీయం చేసి గుడికి సంబంధించిన గోడ కూల్చేసి రోడ్డు వేస్తారట అని మంజూరైన రోడ్డు పనులు కాకుండా అడ్డుకుంటున్నారు.
కామారెడ్డి అంటే షబ్బీర్ అలీ అని చెప్పుకుంటారు.. రోడ్డు వెడల్పు కోసం ఆయన ఇల్లు కూల్చేసుకుంటే నిజాయితీ పరుడని చెప్పేవాళ్ళము. కానీ ఆయన మడిగెలు ఇప్పటికి అద్దెకు ఇస్తున్నారు.. రేషన్ షాపు కూడా ఇతరులకు ఇచ్చే పరిస్థితి లేదు,అవినీతి లేని కామారెడ్డి కోసం మాత్రమే నా ప్రయత్నం..కామారెడ్డి పట్టణ ప్రజలు ఆలోచించాలి ప్రభుత్వ సలహాదారు జీతం లక్ష.. ఆయన పరిధి జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్.. ఇది కాదని ఆయన తన జీతం స్లిప్ చూపించాలనారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మాత్రమే ప్రోటోకాల్ ఉంది. ఆయనకు ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించింది.
రూ. 150 కోట్ల హామీ గురించి అడగడానికి నువ్వెవరు.. అది నా సొంత డబ్బులతో చేపట్టే పని.. దానికి కట్టుబడి ఉన్నా!
కల్లాల ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి ఇప్పటికి మూడుసార్లు లేఖలు రాస్తే ఇప్పటికి స్పందన లేదు.
కులసంఘాలు, ఆలయాలకు ఇచ్చిన నిధులకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రొసీడింగ్స్ ఇవ్వనని ముందే చెప్పిన మీరు గుడులు, సంఘాలకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.. ఒక్క వెయ్యి రూపాయలైన సొంత నిధులు ఇచ్చారా.. నా సొంత డబ్బులతో చేపట్టే పనులకు మీకేం అవసరం.. అడగడానికి మీరెవరు? నా హామీ గురించి అడిగే ముందు మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి,తులం బంగారం ప్రస్తుతం రూ.2 లక్షల వరకు ఉంది.. వచ్చే నెలలో రూ.3 లక్షలు అయ్యేలా ఉంది. ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇప్పించు సవాల్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, బండారి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే - తొలి ప్రాధాన్యత
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే చర్యలు తప్పవు



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రత, ఆరోగ్యం తమ మొదటి ప్రాధాన్యత అని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తకోట బి.సి. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అస్వస్థతకు గురైన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొత్తకోట బీసీ బాలికల వసతి గృహంలో జరిగిన కలుషిత ఆహారం ఘటనపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిటీని ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ నేతృత్వంలో విచారణా కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను కొత్తకోట బీసీ బాలికల వసతి గృహం అధికారితో పాటు ఇద్దరు వంట మనుషులను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని బి.సి. సంక్షేమ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డించే ముందు ఆహారాన్ని సంబంధిత అధికారులు తప్పనిసరిగా రుచి చూడాలని, నాణ్యతను ధృవీకరించిన తర్వాతే వడ్డించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు హాస్టల్ వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడం అధికారుల బాధ్యత. ఇందులో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోము అని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశం లో బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ మల్లికార్జున్, డీఈవో అబ్దుల్ ఘని, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో గద్దర్ జయంతి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జనవరి 31 : ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి కార్యక్రమాన్ని జనజాగృతి కళాసమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ముక్కెర సంపత్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగమూర్తి గద్దర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకై మనమంతా ముందుకు సాగాలని అన్నారు.

**భానాస క్యాలెండర్ ఆవిష్కరణ**

భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో రూపొందించిన సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మూఢవిశ్వాసాలను విడనాడాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన సంఘాల నాయకులు తొందూరి ఎల్లయ్య బహుజన్, చెప్యాల ప్రకాష్, సాతూరి రాజమౌళి, మాట్ల వెంకటస్వామి, కొలుగూరి అశోక్, వేముల జగదీశ్, ఉద్యమ కళాకారులు గొల్లపల్లి వినోద్, గద్ద సంపత్, బోనగిరి శ్రీకాంత్, పొన్నాల అశోక్, వేముగంటి రాజకుమార్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

**అదనపు కలెక్టర్ అంకిత్**

**ఎన్నికల పరిశీలకులతో కలిసి అధికారులతో సమీక్ష**

నిజామాబాద్, జనవరి 31 : (విజన్ ఆంధ్ర )మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్ సూచించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సీ.హెచ్.సత్యనారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్ కుమార్ లతో కలిసి శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనందున ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా, సాఫీగా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ నెల 11న పోలింగ్, 13న కౌంటింగ్ జరగనున్న దృష్ట్యా ఎన్నికల సిబ్బంది, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలతో గట్టి నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాలలో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు జరిపించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తగిన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలకు సంబంధించిన వివిధ రిపోర్టులను తప్పులు లేకుండా ఎప్పటికప్పుడు టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతూ, వెబ్ కాస్టింగ్ జరిపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద తగిన భద్రత, సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరి సమయంలో హడావుడి పడకుండా ముందస్తుగానే ఏర్పాట్లను చక్కబెట్టుకోవాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని తు.చ తప్పక పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యం
## జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప, జనవరి 31 (విజన్ ఆంధ్ర): సమాజం విద్య పరంగా, ఆర్థిక పరంగా అత్యున్నత స్థాయికి ఎదగాలంటే ఒక్క విద్యతో మాత్రమే సాధ్యం అవుతుందని, ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు ముఖ్యంగాగుర్తుంచుకోవాలనిజిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సందేశం ఇచ్చారు

కడప నగరంలోని "ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్" లో శనివారం సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన 2025--26 విద్యాసంవత్సర వార్షికోత్సవ వేడుక అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా సాగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరై పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులను ఉద్దేశించి సందేశం ఇచ్చారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. వారి విద్యాభివృద్ధికి.. తలిదండ్రులు ప్రధానంగా బాధ్యత తీసుకోవాలన్నారు. పిల్లల చదువుకంటే ముందుగా.వారి నడవడిక ముఖ్యం అనే విషయాన్ని తెలుపుతూ.సమాజం విద్య పరంగా, ఆర్థిక పరంగా అత్యున్నత స్థాయికి ఎదగాలంటే ఒక్క విద్యతో మాత్రమే సాధ్యం అవుతుందన్న విషయాన్ని కూడా జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.విద్యారంగంలో గొప్ప చరిత్ర కలిగిన విద్యా సంస్థగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పలు బ్రాంచులతో వివిధ ప్రాంతాల్లో, దేశాల్లో దిగ్విజయంగా నడుస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ఫిన్ ల్యాండ్ దేశంలో అత్యుత్తమ విద్యావ్యవస్థ నడుస్తోందని, అక్కడి విద్యావ్యవస్థలో విద్యార్థులు స్వేచ్ఛాయుత ఆలోచనా విధానంలో విద్యను అభ్యసిస్తున్నారని, అక్కడి తల్లిదండ్రులు కూడా విద్యార్థులు కోరుకున్న



అంశాన్నే అభ్యసించేందుకు ప్రోత్సాహం అందించడం గొప్ప విషయం అన్నారు. అలాగే.. మన విద్య వ్యవస్థలో కూడా.. విద్యార్థులకు నచ్చిన విధంగానే.. విద్యాభ్యాసం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉన్నత విలువలతో రూరల్ ప్రాంతంలో కూడా కార్పోరేట్ స్థాయిలో అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యా సంస్థ యాజమాన్యానికి, ఇలాంటి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.అంతకుముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల స్టాల్స్ తో పాటు ఆర్ట్స్ గ్యాలరీని పాఠశాల గవర్నింగ్ కమిటీ సభ్యులైన చైర్మన్ శ్రీ ఎం. ఏ. ఫైజ్ ఖాన్, వైస్ చైర్మన్ శ్రీ జె. విక్రమదేవ్ రావు, గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. ఆదిత్య రెడ్డి, సొసైటీ సభ్యుడు శ్రీ శ్యామ్ మోహన్, సభ్యుడు శ్రీ మసియుద్దీన్ అహ్మద్ మరియు పాఠశాల సలహాదారు డా. స్కంద్ బాలి ఘనంగా,ప్రారంభించారు.అధికారికంగా ప్రారంభించారు. అనంతరం తరగతి గదుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధునిక స్మార్ట్ ప్యానెల్స్ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్, గేమ్స్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల్లో వ్యాపార నైపుణ్యాలుపెంపొందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ స్టాల్స్కు తల్లిదండ్రులు మరియు సందర్శకులు విశేషంగా స్పందించారు. ఆతర్వాత చైర్మన్ శ్రీ ఎం. ఏ. ఫైజ్ ఖాన్ ఈ ఏడాది పాఠశాలలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, విద్యా, క్రీడా మరియు సాంస్కృతిక రంగాల్లో సాధించిన విశేష విజయాలను గవర్నింగ్ కమిటీ సభ్యులు మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. శ్రీధర్ చెరుకూరి, ఐఏఎస్, కలెక్టర్ మరియు జిల్లా మజిస్ట్రేట్, వైయస్సార్ కడప జిల్లా, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణ, లక్ష్య సాధన, సమయ నిర్వహణ మరియు విలువల ఆధారిత విద్య ప్రాముఖ్యతపై ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా... గ్రేడ్1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు "స్తవ్వ =బఎఎశ్రీవ వీబఎఎశ్రీవ" అనే ప్రత్యేక ప్రదర్శనను వేదికపై ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల సృజనాత్మకత, నృత్య--నాట్య నైపుణ్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఆహ్వానిత అతిథుల మధ్య ఉత్సాహభరితశీగా కార్యక్రమం ఆసాంతం కొనసాగి జయప్రదంగా ముగిసింది

# సూపర్వైజర్లు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలి

## అదనపు కలెక్టర్ అంకిత్

నిజామాబాద్, జనవరి 31 :( విజన్ ఆంధ్ర ) ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన ప్రక్రియను నిర్ణీత గడువులో వేగవంతంగా, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా అన్ని చర్యలు చేపట్టామని అదనపు కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీ ఈ ఓ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఈఆర్‌వోలు (జు-ాం) సమగ్ర పర్యవేక్షణ చేపట్టి, సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, క్షేత్రస్థాయిలో ప్రక్రియ వేగంగా సాగేలా పర్యవేక్షణను మరింత పటిష్టం చేశామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కార్మిక సంఘం ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మె

### - సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యా సాగర్

### -కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి

### -కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### -కనీస వేతనం 26,000 అమలు చేయాలి



అందోల్ /సంగారెడ్డి జనవరి 31(విజన్ ఆంధ్ర ): వట్ పల్లి మండల కేంద్రంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మరియు ఆశ,అంగన్వాడి, వీఓఏ,జీపి కార్మికుల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం 26,000/- రూ"లు అమలు చేయాలని, వారికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని శనివారం వట్టిపల్లి తహసీల్దార్ కు సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యా సాగర్ కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆందోల్ డివిజన్ సెక్రెటరీ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎందరో కార్మికులు పోరాటంతో తెచ్చుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ లు అమలులోకి తీసుకొస్తున్నారని, ఇది చాలా దుర్మార్గమని అన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఆదుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల వివక్ష చూపుతున్నాయని అన్నారు. తక్షణమే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని, లేనిచో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు నరేందర్ గౌడ్, మహేష్, భూమమ్మ, కాజా, జానీ, సునీత యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రభుత్వమే నిర్వహించాలి

### ......వంగూరు రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి......

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి01(విజన్ ఆంధ్ర); భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి క వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని,సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు అధ్యక్షతన నల్లగొండ లోని దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో నిర్మాణరంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం,సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్,ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 500 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని,గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే కుట్రలు ఆపకపోతే పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అవుట రవీందర్ జిల్లా నాయకులు ఏర్పుల యాదయ్య,ఎన్ సైదాచారి,పోలే సత్యనారాయణ,బైరం దయానంద్,బి సైదులు,మంద రాజు,కోడి రెక్క మల్లయ్య, ధరావత్ శ్రీదేవి, వద్దేపల్లి శంకర్, రేవెల్లి యాదయ్య, గుండ్లపల్లి వెంకన్న,ఎస్.కె హుస్సేన్, వెంకట్ రామ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా..

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ జనవరి 31 ( విజన్ ఆంధ్ర ) :తీవ్ర అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ అన్నారు. నిరు పేదల సంక్షేమమే ధ్యేయంగా రోగులకు అండగా నిలుస్తూ మెరుగైన వైద్యం కోసం బాధితుడికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ ఎల్ఓ సి పత్రాలను అందజేశారు. పార్టీలకు, కులాలకు, మతా లకతీతంగా తన నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన వారికి ఎల్ఓసి పి పత్రాలను అందజేశారు. నిజామాబాద్ అర్బన్ నియో జకవర్గానికి చెందిన గౌతమ్ నగర్ నివాసి షేక్ బాబు మియా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాదులోని నిమ్స్ , పంజాగుట్ట ఆసు పత్రిలో అత్యవసర శస్త్రచికిత్స చేయించు కున్నారు. దీంతో బాధితుడికి బ్రౌన్ శస్త్రచికిత్స, కొలొ స్టోమీ, దీర్ఘకాల ఐసీయూ చికిత్స, రక్త మార్పిడి వంటి వైద్య సేవల కోసం సుమా రు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుండటంతో, ఆ కుటుం బం తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొం టోంది. ఈ నేపథ్యం లో, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే మానవతా దృక్ప థంతో స్పందించి సదరు పేద రోగికి ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపా డడమే తన కర్తవ్యమని ఎమ్మెల్యే పేర్కొంటూ, ప్రభు త్వం సాను కూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించ నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

### తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్

# నోటీస్ ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే

### -రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం డైవర్స్ పాలిటిక్స్ చేస్తుంది

### - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



అందోల్ /సంగారెడ్డి జనవరి 31(విజన్ ఆంధ్ర ): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీస్ లు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం అందోల్ నియోజకవర్గం మొత్తం నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మన బిఆర్ఎస్ పార్టీ అధినేతను ఉద్దేశపూర్వకంగా, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సిట్ వేదిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాజకీయ కుట్రలను, డైవర్ట్ పాలిటిక్స్ ను మనం ఎదుర్కోవాల్సిన అవసరం వుందని,అందులో భాగంగా పార్టీ ఆదిస్తానం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం అన్ని మండల, గ్రామాల్లో శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టాలని పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు పాల్గొనాలని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు.

### అభివృద్ధి పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి

అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి

8వ వార్డు అభ్యర్థి దాగూర్ తిమ్మప్ప తరవున ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి,పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని,అందుకు ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని ఈ సందర్భంగా షేక్షావలి ఆచారి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు,చిరంజీవి,దాగూర్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.





## రాజారాం తాండలో ఉచిత పశు వైద్య శిబిరం

నారాయణఖేడ్ జనవరి 31 ( విజన్ ఆంధ్ర): కంగ్టి మండలం రాజారాం తండాలో శనివారం నాడు జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండల పశువైద్యులు డాక్టర్ ముస్తాక్ అలీ పశువులను పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మందులను అందజేశారు. అలాగే కృత్రిమ గర్భాదాలను మేలు జాతి పశు సంపద పశు పోషణ గురించి, కాలానుగుణంగా వచ్చే వ్యాధులు వాటి నివారణ టీకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. దూడలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు జె మోహన్ ఎస్ కె మొయినుద్దీన్ ఎం డి హాలీం రైతులు మనిరామ్, హప్రద్, పండరి, గురుదాష్,గోపాల్ తమ గేదెలకు టీకాలు వేయించు కున్నారు.

## బాన్సువాడ డి ఎ ఓ కు వినతి పత్రం అందజేసిన మంగళూరు గ్రామ సర్పంచ్



నిజాంసాగర్/ జనవరి 31 ( విజన్ ఆంధ్ర): మంగ్లూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 165కు సంబంధించిన రెవెన్యూ భూమిపై ఫారెస్ట్ శాఖ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించి, ఆ భూమిని వడ్ల కళ్ళనికి అప్పగించాల్సిందిగా గ్రామ సర్పంచ్ నర్మల రాజు వినతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డీఏఓ వసంతకు ఆయన వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నర్మల రాజు మాట్లాడుతూ, సర్వే నెంబర్ 165 భూమి విషయమై గ్రామంలో కొంతకాలంగా సందిగ్ధ పరిస్థితి నెలకొని ఉందని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఫారెస్ట్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు కలిసి జాయింట్ సర్వే నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. జాయింట్ సర్వే పూర్తయితే భూమికి సంబంధించిన స్పష్టత ఏర్పడి, రైతులు మరియు గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగిపోతాయని ఆయన అన్నారు.

అలాగే, సర్వే అనంతరం ఆ భూమిని వడ్ల కళ్ళనికి అప్పగించాల్సిందిగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ఇరుముడి మహోత్సవం

### -అమ్మ శరణం తిరుపతమ్మ శరణం అంటూ ఇరుముడి మహోత్సవం

నేలకొండపల్లి, జనవరి 31 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని నాచేపల్లి గ్రామంలో శనివారం తిరుపతమ్మ, గోపయ్య స్వామి మాల ధారణ స్వాములు, ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు స్వామి నెహ్రూ గురుస్వామి, గిరి గురుస్వామి, ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. 41 రోజులపాటు నీయమ్మ నిష్ఠలతో ప్రత్యేక పూజలు చేసి దీక్షను పూర్తి చేశారు. అమ్మవారి సన్నిధి పెనుగంచిప్రోలు బయలుదేరారు. ఈ సందర్భంగా భక్తులు, ఆటపాటలకు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ మౌనిక, నాగేశ్వరరావు బానోత్ నెహ్రూ స్వామి, నరేష్ స్వామి, నాగేశ్వరరావు, భార్గవ్, నాగరాజు, బజార్, మహేష్, పుల్లయ్య, నగేష్, మహేష్, శేఖర్, గోపి, అంజి, వినోద్, శివ, గణేష్, సైదులు,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బోరుపట్ల కల్లు దుకాణాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి సిబ్బంది

నర్సాపూర్ 31జనవరి (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని బోరుపట్ల గ్రామంలో గీత కార్మిక శాఖ సహకార సంఘం సొసైటీ ఉపాధ్యక్షులు గ్రామస్తులు ఒప్పందం ప్రకారం కల్లు దుకాణం కొనసాగుతుండగా శనివారం నాడు బోర పట్లూరా సొసైటీ సభ్యులు ఎక్సైజ్ వారికి తప్పుడు ప్రచారం చేసినందుకు కల్లు దుకాణాన్ని శనివారం నాడు ధ్వంసం చేశారు. గీత కార్మిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామ పెద్దల సమక్షంలో తాను దుకాణం ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు.దీని ఓర్వలేక కొంతమంది ~సొసైటీ సభ్యులు లేనిపోని తప్పుడు ప్రచారాలు కల్పిస్తూ వారికి సమాచారం ఇచ్చినందుకు ఎక్సైజ్ శాఖ సిఐ సాగర్ రెడ్డి ఆయన సిబ్బంది వచ్చి కల్లు దుకాణాన్ని ధ్వంసం చేశారని అంజాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ వారి సిబ్బందితో కలిసి



బోరుపట్ల గ్రామానికి వచ్చి గ్రామ పాలకవర్గం ప్రజల సమక్షంలో సముదాయించి మాట్లాడి మకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

జహీరాబాద్ జనవరి 31 (విజనఆంధ్ర): మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చదువుతో పాటు సాధారణ చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో చట్టాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బాలికలు, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని, అలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర శిక్షలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు వివరించారు. తమ చుట్టూ బాల్య వివాహ బాధితులు లేదా బాల కార్మికులు ఉన్నట్లు



గుర్తిస్తే పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గానీ, 1098 నంబర్‌కు ఫోన్ ద్వారా గానీ సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. చట్టాలకు సంబంధించిన ఏ సమాచారం కావాలన్నా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా, ఇస్మాయిలప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన కంపాలపల్లి,గారకుంటపాలెం,కొణతాల పల్లి గ్రామస్తులు......

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి01(విజన్ ఆంధ్ర); నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం,మాడుగుల పల్లి మండలానికి చెందిన కంపాలపల్లి,గారకుంటపాలెం,కొణతాల పల్లి నాయకులు మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ వెంకటరెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ నరేందర్ రెడ్డి,ముత్యాలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డికి తన స్వగ్రామమైన కొంపల్లి గ్రామంలోని తన నివాసంలో కలిసి మా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న కి గ్రామ ప్రజల తరపున మేమందరము వచ్చి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని చెప్పి కొంపల్లి గ్రామంలోని పాండన్న స్వగృహంలో తేనేటి విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ మన నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుండాలని కోరుకునే మొదటి వ్యక్తిని నేనే,మన గ్రామాల అభివృద్ధికి మున్ముందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్



యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కొత్తపల్లి ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, షేక్ ముస్తాఫ,ఆదిరెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి,,కోడుమూరు వెంకటరెడ్డి,,చామల మధుసూదన్ రెడ్డి,చామల జయంత్ రెడ్డి,,గోవర్ధన్ రెడ్డి,మునగాల సైదయ్య మరియు కంపాలా పల్లి,గారకుంటపాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## వల్లభాపురం గ్రామ అభివృద్ధికి సహకరించాలి

నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి01(విజన్ ఆంధ్ర); నాగార్జునసాగర్ నియోజకవర్గం,నిడమనూరు మండలం,వల్లభాపురం గ్రామస్తులు శనివారం మాజీ సర్పంచ్ నన్నెబోయిన బాలయ్య యాదవ్ సమక్షంలో కొంపల్లి గ్రామంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి ని కలిసి మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని వల్లభాపురం గ్రామ నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలకోటి కొండలు, మాజీ యంపిటిసి చిమట రామలింగయ్య,మాజీ సర్పంచ్ నన్నెబోయిన రవి యాదవ్, మాజీ యంపిటిసి చిమట చెన్నయ్య,గంగుల మల్లయ్య యాదవ్,చిమట రాంబాబు,ఒంటెద్దు నారాయణ రెడ్డి,నన్నెబోయిన కోటయ్య యాదవ్,మెండె సైదయ్య,దేవులపల్లి చారి, దేవులపల్లి వెంకటాచారి,



దేవులపల్లి సైదయ్యచారి,మెండె లింగయ్య,బొమ్మనబోయిన కోటయ్య,మెండె లింగయ్య,గాదె రమణ,బొమ్మనబోయిన నాగయ్య,చిమట రామయ్య మరియు వల్లభాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాటం ఆడే మహిళలకు ఇరవై వేలు విరాళం ప్రకటించిన.....బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి01(విజన్ ఆంధ్ర); నాగార్జునసాగర్ నియోజకవర్గం,అనుముల మండలం,చింతగూడెం గ్రామ వాస్తవ్యులు నూతన సర్పంచ్ తగుళ్ళ అంజయ్య,వార్డు మెంబర్ల కోరిక మేరకు కోలాటం ఆడే మహిళలకు ఇరవై వేల రూపాయలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి విరాళం ప్రకటించారు.అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ని చింతగూడెం సర్పంచ్,భజన మండలి అధ్యక్షులు కురాకుల వెంకట రమణ,వార్డు మెంబర్ సభ్యులందరు కలిసి శాలువాతో సత్కరించారు.అలాగే పాండన్న కొబ్బరికాయ కొట్టి మహిళల కోలాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా పాండన్న మాట్లాడుతూ మీరు ఇలాగే బాగా నేర్చుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మీ కోలాట ప్రతిభను కనబరచాలని అన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మన మహిళల కోలాట కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉంది అని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ తగుళ్ళ అంజయ్య ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తగుళ్ళ అంజయ్య,మాజీ సర్పంచ్ కురాకుల రాములు యాదవ్,వార్డు మెంబర్లు 3వ వార్డు కురాకుల రామ్ లింగయ్య యాదవ్,4వ వార్డు కురాకుల వెంకటేశ్వర్లు యాదవ్,2వ వార్డు కురాకుల రమేష్ యాదవ్,1వ వార్డు కురాకుల పార్వతమ్మ యాదవ్,6వ వార్డు కురాకుల పాపమ్మ యాదవ్,మేకల శివ కుమార్ యాదవ్,పల్లెబోయిన ఈదయ్య యాదవ్,కురాకుల వెంకటయ్య యాదవ్,కురాకుల సైదయ్య యాదవ్,భజన బృందం మండలి అధ్యక్షురాలు కురాకుల వెంకట రమణ,పల్లెబోయిన సైదమ్మ,భజన పంతులు నవీన్,బుసిరెడ్డి మట్టారెడ్డి,ఐతగోని పరమేష్ గౌడ్,కోడుమూరు వెంకటరెడ్డి,షేక్ ముస్తాఫ,అలుగుబెల్లి ఆదిరెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి మరియు చింతగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...



# వనం లోకి సమ్మక్క సారలమ్మ

## -ముగిసిన జాతర

మందమర్రి,జనవరి 31( విజన్ ఆంధ్ర) : మందమర్రి మండలం ఆర్ కె 1 సమీపంలోని పాల వాగు వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లు జనం లోకి వచ్చి తిరిగి శనివారం వన ప్రవేశం చేశారు. ఈ నెల 28 నుండి 31 వరకు నాలుగు రోజులుగా మందమర్రి ఏరియా పరిసర ప్రాంతాలవారు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.పాలవాగు వద్ద అటవీ ప్రాంతం చుట్టూ జన సందోహంతో కిటకిట లాడింది.ఈ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో సౌకర్యాలు చేపట్టారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జీవో 25 ను సవరిస్తూ ప్రాథమిక పాఠశాలల్లో రేషనలైజేషన్ ప్రక్రియను చేపట్టాలి




## టీజీ టిటిఎఫ్ సంఘం డిమాండ్స్

టేకులపల్లి విజన్ ఆంధ్ర జనవరి 31 : తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవుల్లో జీవో 25 కు సంబంధించి పాఠశాలల్లో రేషనలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నదని వార్తలు వస్తున్న దరిమిలా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితిలను పరిగణనలోకి తీసుకొని ప్రాథమిక పాఠశాలల్లో దిగువ పేర్కొన్న అంశాలను పరిశీలించి రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది . జడ్పీహెచ్ఎస్ సులానగర్ పాఠశాల నందు టీజీ టీటీడీఎఫ్ సంఘం యొక్క 2026 క్యాలెండరు ను టేకులపల్లి మండల అధ్యక్షులు పుల్ సింగ్ ఆధ్వర్యంలో సులానగత్ కాంప్లెక్స్ హెచ్ఎం దేవదాస్ చేతుల మీదగా, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అందరి సమక్షంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.

ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకొని నిర్వహించాలి.తెలంగాణ రాష్ట్రంలో 20 నుంచి 60 విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలు అధికముగా ఉన్నందున 20కి పైబడి ప్రతి 15 మంది విద్యార్థులకు అదనముగా ఒక ఉపాధ్యాయుని కేటాయిస్తూ రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలి

ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు (పిఎస్ హెచ్ఎం) పోస్టును మంజూరు చేస్తూ క్యాడర్ స్ట్రెంత్ ను నిర్ణయించి రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సహా అధ్యక్షులు ఎం. బాలు,జిల్లా గౌరవ అధ్యక్షులు వాంకుడోత్. రమేష్ బాబు, ఉపాధ్యక్షులు బి. రాంజీ, శ్రీను, హీరా లాల్, మోహన్, వీరన్న పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ సోమన్నను కలిసిన సీపీఐ అభ్యర్థి అడ్వకేట్ రమేష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నుండి మున్సిపల్ కౌన్సిలర్ గా బరిలో దిగిన అడ్వకేట్ రమేష్ మాజీ కౌన్సిలర్ సోమన్నను కలిశారు. ఈ సందర్భంగా రమేష్ కు సోమణ్ణతో వున్న గత రాజకీయ అనుభవాలను గుర్తు చేస్తూ నాకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ

రమేష్ పోటీలో నిలబడడం పై సంతోషం వ్యక్తం చేశారు.ముందు జాగ్రత్తగాలు పాటించి వుంటే మనకు అనుకూలమైన పార్టీ నుండి టిక్కెట్ దక్కేది అని అన్నారు. టిక్కెట్ ఏ పార్టీది అయినా వార్డులో నీవు ముఖ్యమని వార్డు ప్రజలు అందరూ కూడా నిన్ను ఆశీర్వదిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో సిపిఐ పార్టీ కార్యదర్శి ఆంజనేయులు, రాము, వెంకట్రాములు తదితరులు వున్నారు.

# ఫర్టిలైజర్ యాప్' ప్రారంభం

## యూరియా అక్రమాలకు చెక్

టేకులపల్లి విజన్ ఆంధ్ర జనవరి 31 : రైతులకు సరైన మోతాదులో యూరియా సరఫరా చేయడం, అక్రమ రవాణా మరియు విచక్షణ రహిత వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ (ఖీజు=ుxూxxజు= ాాజూజా) ను అందుబాటులోకి తీసుకువచ్చిందని మండల వ్యవసాయాధికారి అన్నపూర్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేసిన ఈ యాప్‌ను, శనివారం ఉదయం నుంచే ప్రారంభించినట్లు పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన ఉన్న రైతులు యాప్ ద్వారా నేరుగా బుకింగ్ చేసుకోవచ్చని, అవగాహన లేని రైతులు ఏఈఓలు లేదా గ్రామంలోని విద్యావంతుల సహకారంతో బుకింగ్ చేసుకోవచ్చని అన్నపూర్ణ తెలిపారు.యూరియా బుకింగ్‌కు భూమి రికార్డులకు లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ యాప్ ద్వారా యూరియా అక్రమ రవాణా, నిల్వల దుర్వినియోగం, అవసరానికి మించిన వినియోగం వంటి సమస్యలను నియంత్రించవచ్చని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చిన్న, సన్నకారు రైతులకు 1--2 విడతల్లో, పెద్ద రైతులకు 3--4 విడతల్లో యూరియా అందజేస్తామని వివరించారు. బుక్ చేసిన 24 గంటల్లో రైతులు యూరియా కొనుగోలు చేయాల్సి ఉంటుందని, నిర్ణీత సమయంలో కొనుగోలు చేయకపోతే బుకింగ్ ఆటోమేటిక్‌గా రద్దవుతుందని తెలిపారు. రద్దైన బుకింగ్‌ను రెండు రోజుల తర్వాత మళ్లీ చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు.ఈ విధానం ద్వారా యూరియా సరఫరాలో పారదర్శకత పెరిగి, నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి అన్నపూర్ణ పేర్కొన్నారు.




# క్రీడాకారులకు జెర్సీలు ..!



మహాదేవపూర్ జనవరి 31 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామం లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ 11 క్రికెట్ టీంకు కాళేశ్వరం, మాజీ సర్పంచ్ కాళేశ్వరం దేవస్థానం చైర్మన్, కీ.శే. గంట రామ్ నారాయణ గౌడ్ జ్ఞాపకార్థంగా బిఆర్ఎస్ కార్యకర్త కాటారం శేఖర్ క్రీడాకారులకు జెర్సీలు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాళేశ్వరం ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ హాజరై క్రీడాకారులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు

# సుందరయ్య మాస్టారుకు పదవి విరమణ శుభాకాంక్షలు



టేకులపల్లి విజన్ ఆంధ్ర జనవరి 31 :ఉపాధ్యాయ వృత్తిలో మూడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ పాఠశాలలలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో,బాధ్యతలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది, అనేకమందిని ప్రయోజకుల్ని చేసిన గొప్ప ఉన్నత భావాలు గల ఉపాధ్యాయుడు సుందరయ్య అలియాస్ సుందర్ పదవి విరమణ సందర్భంగా వారిని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) టేకులపల్లి మండల శాఖ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ రామరాజు అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ! ప్రగతిశీల భావాలు,జానపద కళా నైపుణ్యం,సంగీత నైపుణ్యం కలిగి అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా,సరళంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేటట్లు బోధించి, బోధనేతర విషయాలలో విద్యార్థులకు చక్కటి శిక్షణలు ఇచ్చి అనేకమందిని ప్రయోజకుల్ని చేసి వారందరి హృదయాలను గెలుచుకున్న ఆదర్శ ఉపాధ్యాయుడు సుందర్ అని కొనియాడారు.వీరు ఒక మంచి కళాకారునిగా ఉపాధ్యాయ లోకంలో మన్ననలు పొందారన్నారు.టిపిటిఎఫ్ జిల్లా సాంస్కృతిక విభాగానికి కన్వీనర్ గా పనిచేస్తూ సంఘంలో వారు ఉపాధ్యాయులకు అనేక సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య,జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు, మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు, మండల నాయకులు జి.రాంబాబు ఉపాధ్యాయులు, శంకర్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## నిజాంపేట్‌లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నిరసన -- రాథోడ్ సంతోష్ పిలుపు




నిజాంపేట్, జనవరి 31 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిజాంపేట్ అడ్డ బి.సి.డబ్ల్యు కార్మికులు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మిక వర్గం రక్తమాంసాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసన వ్యక్తం చేసే హక్కు, సమ్మె చేసే హక్కులపై ఉక్కుపాదం మోపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ చట్టం--2025, విబిజి--రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో వంద శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలతో కార్మికులను నిరాయుధులను చేసి పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ల అమలును ఇప్పటివరకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో అడ్డుకున్నామని, అవి పూర్తిగా రద్దయ్యే వరకు సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు సంపూర్ణ మద్దతు ఇచ్చి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాగభూషణ్‌తో పాటు నిజాంపేట్ అడ్డ కార్మికులు నర్సింహ, దత్తు, జగన్, శ్రీను, రాములు, ధనరాజు, దాస్, శ్రీనివాస్, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి... 11వ వార్డును అభివృద్ధి చేస్తా : ఎండీ జాహేద్



## - జోరుగా ఇంటింటి ప్రచారంలో గులాబీ దళం

చేవెళ్ల,జనవరి 31 (విజన్ ఆంధ్ర): కేసీఆర్ పాలనలో వచ్చిన అభివృద్ధి, సంక్షేమమే తన బలమని, అదే ఆశతో ప్రజల ముందుకు వెళ్తున్నానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎండీ జాహేద్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి 11వ వార్డులో గెలుపే లక్ష్యంగా శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రచారంలో భాగంగా ఓటర్లతో నేరుగా మమేకమైన జాహేద్ తనను ఆదరించి గెలిపిస్తే వార్డును సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతోనే అభివృద్ధి సాధ్యమని, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో అమలైన పథకాలు పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేస్తూ, అదే పాలన కొనసాగాలంటే మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గులాబీ నేతలు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాహేద్‌కు మద్దతుగా నిలిచారు. పార్టీ విజయానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చిన వారు, వార్డు ప్రజల ఆశీస్సులు తనపై నిండుగా ఉన్నాయని ఎండీ జాహేద్ ఈ సందర్భంగా తెలిపారు.



# క్రీడా ప్రాంగణం అభివృద్ధికి సహకరించాలి

## జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన: ఈడిగోనపల్లి సర్పంచ్ గొల్ల మంజుల

అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) : అయిజ మండలం ఈడిగోనపల్లి గ్రామ సమీపంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలతో నిండి పోవడంతో పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ గొల్ల మంజుల, ఉపసర్పంచ్ గోవిందమ్మ పేర్కొన్నారు. శనివారం వార్డు మెంబర్లు, గ్రామస్తులతో గద్వాల కలెక్టర్ సంతోష్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. క్రీడా ప్రాంగణం అభివృద్ధికి రూ. 5 లక్షలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బడేసాబ్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు, అధికారులు కలిసి పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల జనవరి 31(విజన్ ఆంధ్ర) గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచ్‌లు మరియు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.శనివారం కలెక్టర్ చాంబర్ నందు పలు గ్రామ సర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలు,అభివృద్ధి కార్యక్రమాల అమలు పరిస్థితి, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై సర్పంచ్‌ల నుంచి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.


ఈ సందర్భంగా సర్పంచ్‌లు తెలిపిన సమస్యలను విని, సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో విద్య,ఆరోగ్యం,రోడ్లు,నీటి సరఫరా,పంచాయతీ పనులు మరియు పర్యావరణ పరిరక్షణ వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి హాజరైన సామాజిక కార్యకర్తలు శాంతకుమార్, బొరెడ్డి రామ్ ప్రసాద్ రెడ్డి

అలంపూర్ జనవరి 31(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్ హెడ్ మాస్టర్ యస్. ఆనందం సుదీర్ఘకాలం 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఎంతోమంది విద్యార్థులకు ఉత్తమ బోధనలను అందించి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించిన ఉపాధ్యాయుడుగా నిరంతర సేవలు అందించి ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా శనివారం సామాజిక కార్యకర్తలు శాంతకుమార్, రామ్ ప్రసాద్ రెడ్డి, పీఎం ఎచ్ ఎం. యస్. ఆనందం ని ఎస్ ఏ. ఇంగ్లీష్ టి. శ్యామలా దేవి ని శాలువాతో సన్మానించడం జరిగింది.



ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆదివారం, ఫిబ్రవరి 1 - 2026




# మళ్లీ..రెండేళ్లకు..



- ముగిసిన మేడారం జాతర - చివరి రోజు అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు -ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్

-8 గంటల నుంచి 12 గంటల వరకు ఎక్కడి వాహనాలు అక్కడే - భక్తులకు తప్పని తిప్పలు - ఖాళీ అవుతున్న మేడారం పరిసరాలు

2లో

### శ్రీహరి అనుభవం ముందు మేమంతా..

# బచ్చాలమే..!



-రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి

3లో

### ట్రాఫిక్ నియంత్రణ

# గాలికి..



ట్రాఫిక్ నియంత్రణ గాలికి..

అడుగడుగునా ట్రాఫిక్ జామ్

మేడారం మహాజాతరలో

భక్తులకు చేదు అనుభవం

3లో

# మళ్లీ రెండేళ్లకు..

**వరంగల్ జిల్లా జనవరి31(విజన్ ఆంధ్ర) :** నాలుగు రోజుల పాటు కోట్లాది భక్తులచే పూజలందుకున్న సమ్మక్క- సారలమ్మల వన ప్రవేశంతో మేడారం మహా జాతర పరిసమాప్తమైంది. చివరి రోజు భక్తులు పోటెత్తడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. శనివారం సాయంత్రం గిరిజన పూజారులు గద్దెల వద్ద నిర్వహించాల్సిన తంతు అనంతరం భక్తి శ్రద్దలతో వన దేవతలు తిరిగి వన ప్రవేశం చేయించారు. చిలకలగుట్టకు సమ్మక్క, కన్నెపల్లికి సారలమ్మ, పునుగొండ్లకు పగిడిద్ద రాజు, కొండాయికి గోవిందరాజును తీసుకెళ్లారు. సల్లంగ ఉంటే మళ్లీ రెండేళ్లకు వచ్చే మేడారం జాతరకు పిల్లా, పాపలతో వచ్చి మొక్కులు చెల్లించుకుంటామంటూ తల్లులకు నివేదించుకున్నారు. అయితే వనదేవతలను దర్శించుకున్న భక్తులు మేడారం నుంచి ఒక్క సారిగా తిరుగు ప్రయాణం కావడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. 8 నుంచి 12 గంటలపాటు ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాగేందుకు, తినేందుకు ఏమీ లేక పోవడంతో భక్తులు నానా తంటాలు పదాల్సి వచ్చింది. ఒక దశలో పోలీసులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే గతంలో కంటే రెట్టింపు సంఖ్యలో జనం తరలి రావడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు చెబుతున్నారు.

నాలుగు రోజులపాటు అట్టహాసంగా సాగిన మేడారం మహా జాతర శనివారం ముగిసింది. జనం వీడి సమ్మక్క-సారలమ్మ తిరిగి వన ప్రవేశం చేశారు. దీంతో మేడారం మహా జాతర



పరిసమాప్తం అయింది. ఆదివాసీ పూజారులు సమ్మక్క, సారలమ్మ, సగిడిద్దరాజు, గోవిందరాజులపై తుది తంతు ముగించారు. చివరి ఘట్టం పూర్తి కావడంతో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య గిరిజన పూజారులు ఊరేగింపుగా వారిని ఆలయాలకు తీసుకెళ్లారు. అయితే ప్రతి సారి. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్య వన ప్రవేశం నిర్వహించాల్సిన పూజారులు భక్తుల రద్దీ కారణంగా గంట ఆలస్యంగా చివరి తంతు నిర్వహించారు. ఈ మహా ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మరోవైపు అమ్మల దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. దీంతో గద్దెల ప్రాంగణం రోజంతా కిక్కిరిసిపోయింది. జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసేందుకు ఎగబడ్డారు.

## కిటకిటలాడిన ఆర్టీసీ ప్రాంగణం..

భక్తులు తండోపతండాలుగా తరలి రావడంతో మేడారం కిటకిటలాడింది. ఆర్టీసీ ప్రాంగణంలో భక్తులు బస్సులకోసం గంటలతరబడినిరీక్షించాల్సి వచ్చింది. ఎవరికివారు తాము ఇంటికి చేరాలన్న ఆతృతతో బస్సులు వెంట పరుగులు తీశారు. తల్లులను

**ముగిసిన మేడారం జాతర**

**చివరి రోజు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు**

**ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్**

**8 నుంచి 12 గంటలపాటు ఎక్కడి వాహనాలు అక్కడే**


**తాగేందుకు, తినేందుకు ఏమీ లేక తిప్పలు పడ్డ భక్తులు**

**ఖాళీ అవుతున్న మేడారం పరిసరాలు**

దర్శించుకున్న అనంతరం జనం ఒక్క సారిగా తిరుగు ప్రయాణం కావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. గంటల తరబడి రోడ్డుమీదే నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. తాగేందుకు, తినేందుకు ఏమీ దొరకక చిన్నారులు, వృద్ధులు నానా తంటాలు పడ్డారు.

## అధికారుల హర్షం..

మేడారం జాతర విజయవంతం కావడంతో అధికార యంత్రాంగం ఆనందం వ్యక్తం చేసింది. అందరి సహాయ సహకారాలతో జాతర విజయవంతంగా నిర్వహించినట్లు మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టీఎస్. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటించారు. అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగిసినట్లు ప్రకటించడంతో భక్తులు ఇంటిబాట పట్టారు. మేడారం రహదారులు భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి.



















విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక



# శ్రీహరి అనుభవం ముందు...మేమంతా చిన్న బచ్చాలమే.!

**రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

-ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ కుటుంబ బలం స్పష్టమైంది
-సీఎంకు ఘన్‌పూర్ విజయం ఒక కానుకగా ఇవ్వాలి
-మూడో తేదీ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం
-సర్వే రిపోర్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక
-ప్రజల్లో బలమైన మద్దతు ఉన్నవారికే బి-ఫామ్
-గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు.
-కడియం నాయకత్వంలో ఘన్‌పూర్‌లో గెలుపు ఖాయం


**వరంగల్ /స్టేషన్ ఘణపుర్.జనవరి31(విజన్ ఆంధ్ర) :** శ్రీహరి అనుభవం ముందు మేమంతా చిన్న బచ్చగాళ్లమేనని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘన్‌పూర్ కాంగ్రెస్ శ్రేణులకు వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరి నాయకత్వంలో ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ కుటుంబ బలం మరోసారి స్పష్టంగా బయటపడింది. మూడో తేదీ నుంచి ఎన్నికల ప్రచారం అధికా రికంగా ప్రారంభం కానుంది. పార్టీ సర్వే రిపోర్టుల ఆధారంగానే అభ్య ర్థు ల ఎంపిక జరగనుంది. ప్రజల్లో బలమైన మద్దతు, గెలిచే అవకాశాలు ఉన్నవారికే బి-ఫామ్, కాంగ్రెస్ టికెట్లు ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం స్పష్టం చేసింది. గెలుపు గుర్రాలకే టికెట్లు అన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముం దుకు సాగుతుంది. కడియం నాయకత్వంలో ఘన్‌పూర్‌లో గెలుపు ఖాయమనే మంత్రి ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు. శనివారం స్టేషన్ ఘన్ పూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమా వేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఘన్ పూర్ నియోజకవర్గంలో నిర్వహించిన సమావేశానికి అతి తక్కువ సమ యంలోనే వందలాది మంది హాజరవడం కాంగ్రెస్ కుటుంబ బలాన్ని చాటిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయక త్వా నికి తాను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఘన్ పూర్ విషయంలో నేను ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు.. గత రెండేళ్లలో ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే శ్రీహరి ప్రజల ముందుకు తీసుకెళ్లారని తెలి పారు. అదేవిధంగా ఒక్క నామినేషన్ కూడా విత్‌డ్రా కాకుండా జాగ్రత్తగా చూసుకున్న సంబంధిత అడ్వకేట్‌కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు కూడా ఒకటి రెండు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, త్వరలో సర్వే రిపోర్ట్ వస్తుందని చెప్పారు. ఆ రిపోర్ట్ ఆధారంగా ఎమ్మెల్యేతో చర్చించి, ఎవరికి మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉందో వారికి పార్టీ టికెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.



**-ప్రజాదరణ ఉన్న వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుంది**

ప్రజాదరణ ఉన్న వారికే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుంది. అటువంటి అభ్యర్థులకు బి-ఫారమ్ అందజేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. వందకు వంద ఫలితాలు రావాలంటే మీ అందరి కృషి అవసరమని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనుభవం ఉన్నా వ్యక్తి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనలను కచ్చితంగా పాటిస్తే అద్భుతమైన ఫలి తాలు వస్తాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. తాను ఇంచార్జిగా పెద్దగా తెలివి పెట్టాల్సిన అవసరం లేదని, ఘన్‌పూర్‌లో గెలిచే నాయక త్వం ఉందన్నారు. అనంతరం గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇస్తుందని మంత్రి స్పష్టంగా చెప్పారు.

**-సీఎంకు ఘన్‌పూర్ విజయం**



**ఒక కానుకగా ఇవ్వాలి : ఎమ్మెల్యే కడియం**

ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి..సీఎం రేవంత్ రెడ్డికు ఘన్ పూర్ విజయం ఒక కానుకగా ఇవ్వాలి..అదే మన లక్ష్యమని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు...పనుల ప్రభు త్వం అన్నదానికి నిదర్శనం. ప్రతి వార్డులో 5 నుంచి 10 వరకు దరఖా స్తులు రావడం చూస్తే, ప్రజలకు ఈ ప్రభుత్వంపై ఎంత విశ్వాసం ఉందో అర్థమవుతోంది. రెండు దఫాలుగా సర్వే పూర్తయ్యింది. పీసీసీ ఆదేశాల మేరకు ప్రతి వార్డు నుంచి మూడు పేర్లను పంపించాం. ఇది పూర్తిగా పారదర్శకమైన ప్రక్రియ..ఘన్‌పూర్‌లో మన నాయకత్వం బలంగా ఉంది.ప్రజల మద్దతు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ ప్రభుత్వం ఇంకా మూడేళ్లు కొనసాగుతుంది. అభివృద్ధి కావాలంటే, నియోజకవర్గం ముం దుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాల్సిం దే అన్న నమ్మకం ప్రజల్లో వంద శాతం ఉంది. మీ అందరి సమిష్టి కృషి తో వందకు వంద శాతం విజయం సాధిస్తామనే విశ్వాసం నాకు ఉంది.ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం వరకు బీ-ఫారమ్‌లు అందజేయడం జరుగుతుంది. పీసీసీ ఆదేశాలు, స్టీరింగ్ కమిటీ ఆమోదం మేరకు పార్టీ ఎవరికీ టికెట్ ఇస్తుం దో, ఆ అభ్యర్థిని ప్రతి వార్డులో గెలిపించుకోవడం మన బాధ్యతని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిలు పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కాంగ్రెస్ నాయకు లు బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, రాజాక్ యాద వ్, కనకం రమేష్, సంపత్ రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటా..

**మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో..**
**ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి ఝూన్సీ వెంకన్న నాయక్**

**మరిపెడ, జనవరి31(విజన్ ఆంధ్ర) :** అనునిత్యం తాము ప్రజలకు అండగా ఉంటామని మరిపెడ మునిసిపల్ ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఝూన్సీ వెంకన్ననాయక్ అన్నారు. వారు శనివారం మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందలేదని ఆరోపించారు. ఈ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివిధ అభివృద్ధి పథకాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. అంతే కాకుండా తండాలో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనితో పట్టణ ప్రజలు వ్యర్థ పదార్థాలు తోపాటు చెత్తాచెదారం వేయడంతో తండా వాసులు రోగాలకు గురయ్యారన్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్





సహకారంతో ఆ డంపింగ్ యార్డ్ ను గిరిపురం తరలించామన్నారు. అంతే కాకుండా ఎనిమిదవ వార్డులో రెండు మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వీధి దీపాలు, తారు రోడ్లు, ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఎనిమిదో వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురైన తాను వెన్నంటే స్పందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తండా వాసులు, స్థానికులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ గాలికి..

అడుగడుగునా ట్రాఫిక్ జామ్
మేడారం మహాజాతరలో భక్తులకు చేదు అనుభవం
వన దేవతల చెంత అష్టకష్టాలు
ప్రచార ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో వసతులు నిల్
స్పష్టంగా కనిపించిన
జిల్లా సారధుల అవగాహన లేమి
పోలీస్ పీఆర్వో అతి చేశారనే ఆరోపణలు
భక్తులపై పోలీసుల దౌర్జన్యం.. వీరంగం, లాఠీచార్జ్
అధికారుల మధ్య స్పష్టంగా
కనిపించిన సమన్వయ లోపం

**వరంగల్ / మేడారం జనవరి31(విజన్ ఆంధ్ర) :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం మహాజాతర ఈసారి భక్తులకు కన్నీళ్లే మిగిల్చింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రచారం చేసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. మౌలిక వసతుల కల్పనలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. జాతర నిర్వహణలో స్థానిక మంత్రి సీతక్క మార్క్ ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన పాలకులు భక్తుల కష్టాలను పట్టించుకోలేదు. వనదేవతల చెంతకు చేరిన సామాన్య జనం అడుగడుగునా అష్టకష్టాలు అనుభవించారు. ముఖ్యంగా ములుగు జిల్లా సారదుల అవగాహన లేమి ఈ జాతరలో స్పష్టంగా కనిపించింది. సమన్వయ లోపంతో అధికారులు తీసుకున్న నిర్ణయాలు భక్తులకు శాపంగా మారాయి. పోలీస్ పీఆర్వో వ్యవస్థపై పెత్తనం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శాంతిభద్రతల పర్యవేక్షణ గాలికి వదిలేసిన పోలీసులు భక్తులపై దౌర్జన్యానికి దిగడం విమర్శలకు దారితీసింది. క్రమశిక్షణతో దర్శనానికి వచ్చిన వారిపై వీరంగం సృష్టించి లాఠీచార్జ్ చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది.

వనదేవతల దర్శనానికి వచ్చిన భక్తులు అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతర చివరి రోజైన శనివారం జనసందోహం పోటెత్తడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. అడుగడుగునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తాడ్వాయి--మేడారం, పస్రా- తాడ్వాయి, గట్టమ్మ - పస్రా మధ్య కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. గంటల తరబడి రాత్రి, పగలు వాహనాలు కదలకపోవడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం సాయంత్రం నుంచి భక్తులకు ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. మేడారం, హనుమకొండ నడుము జర్నీ 11 గంటలు పట్టింది. శనివారం కూడా ఆరు నుంచి ఏడు గంటలు పట్టింది. గతంలో మేడారం జాతర సందర్భంగా ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని ఈసారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా ఆచరణలో మాత్రం భక్తులకు కష్టాలే మిగిలాయి. రవాణా సౌకర్యాల కల్పనలో ఆర్టీసీ ఘోరంగా విఫలమైంది. బస్సుల కోసం వేలాది మంది ప్రయాణికులు బస్టాండ్లలో పడిగాపులు కాశారు. గంటల తరబడి వేచి చూసినా బస్సులు రాకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఉదాహరణకు హనుమకొండ నుంచి బయల్దేరిన భక్తులు సుమారు 11 గంటల తర్వాత మేడారం చేరుకుంటున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రేక్షకపాత్ర

ఇదే అదనుగా భావించిన ప్రైవేటు వాహనదారులు భారీగా ఛార్జీలు వసూలు చేసి భక్తులను నిలువు దోపిడీ చేశారు. ట్రాఫిక్ జాంపై పోలీసులు పూర్తిగా చేతులెత్తేశారు. క్యూ లైన్లలో గంటల తరబడి నిల్చున్న భక్తులు విసిగిపోయి ఆందోళనకు దిగారు. మేడారం బస్సు ప్రాంగణం శుక్రవారం రాత్రి వేలాది మంది భక్తులతో కిటకిటలాడి నరకాన్ని తలపించింది. అధికారుల మధ్య స్పష్టంగా కనిపించిన సమన్వయ లోపం భక్తులకు శాపంగా మారింది. ఆర్టీసీ మార్గంలో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పాలకుల పుణ్యమా అని ఈ జాతరలో ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి.



ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగించిన ఆధునిక సాంకేతికత, ఏఐ పరిజ్ఞానం ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోయింది.

అధికారులు ఒకరిపై ఒకరు నేపం నెట్టుకుంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు.


**భారీగా ట్రాఫిక్ జాం**

ట్రాఫిక్ జామ్తో భక్తులు గంటల తరబడి అడవిలోనే ఉండిపోయారు. మేడారం నుంచి తాడ్వాయి వరకు కేవలం 14 కిలోమీటర్ల దూరాన్ని చేరేందుకు 4 గంటల సమయం పట్టింది. పస్రా నుంచి తాడ్వాయి చేరేందుకు నాలుగు గంటలు పట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అడవి ప్రాంతంలో సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు వాహనాల్లోనే ఉండాల్సి వచ్చింది. నీరు, ఆహారం అందక ప్రయాణికులు అష్టకష్టాలు పడ్డారు. వాహనాల రద్దీ పెరుగుతుందని ముందే తెలిసినా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం.

## మౌలిక వసతుల కల్పనలో విఫలం

మౌలిక వసతుల కల్పనలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సుమారు రూ. 250 కోట్లతో మహా జాతర అభివృద్ధి పసులు చేశామని ప్రభుత్వం చెప్పింది. తీరా భక్తులు మాత్రం తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారడంతో వేల సంఖ్యలో ఉన్న నల్లాల వద్ద నీరు రాలేదు. భక్తులు దాహంతో అలమటించగా ప్రైవేటు వ్యాపారులు నీళ్ల ప్యాకెట్లను అధిక ధరలకు విక్రయించి లాభపడ్డారు. పారిశుధ్యం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లింది. ప్రభుత్వం గొప్పగా చెప్పిన మాస్టర్ ప్లాన్ ఎక్కడా అమలు కాలేదు. గద్దెల వద్ద భక్తులు చుక్కలు చూశారు. యంత్రాంగం వైఫల్యం వల్ల భక్తుల ఆనందం కాస్తా ఆవేదనగా మారింది.

# అమ్మవారి పేటలోని సమ్మక్క - సారలక్క తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు







**వరంగల్ జనవరి31(విజన్ ఆంధ్ర)**

హన్మకొండ జిల్లా కాజీపేట మండలం పరిధిలోని అమ్మవారిపేట శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా ఈరోజు ఉదయాన్నే సమ్మక్క--సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించి, గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ పవిత్ర సందర్భంలో వర్ధన్నపేట ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం కలగాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సమృద్ధిగా, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవార్లను మనస్ఫూర్తిగా పూజించారు.

ఈ సందర్భంగా జాతర విజయవంతం చేసిన పోలీసు, మున్సిపాలిటీ, వైద్య, విద్యుత్, తదితర శాఖల వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఛైర్మన్ , కమిటీ సభ్యులు స్థానిక నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు చెరువు అభివృద్ధి పనులు చేపట్టండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**" ఇరిగేషన్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్, జీడబ్ల్యూఎంసి ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన**



**వరంగల్ టౌన్‌జనవరి31(విజన్ ఆంధ్ర) :** చెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారు. లను ఆదేశించారు. శనివారం వరంగల్ పరిధి లోని ఉర్సు రంగసముద్రం చెరువు పనులను ఇరిగేషన్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్ జీ దబ్ల్యు ఎం సి ఇంజ నీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకంలో భాగంగా వరంగల్ పరిధి లోని ఉర్సు రంగసముద్రం చెరువు ఎంపిక కావడంజరిగినందున ఫోర్ షోర్ బండ్ అభివృద్ధి పనులను చేపట్టుటకు ప్రతిపాదనలు పూర్తి చేసి పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం వారు టెండర్ పిలిచి నందున సంబంధిత అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ వెంటనే మొదలు పెట్టేలా చూడాలని అట్టి పనులను గ్రౌండ్ చేయడానికి ఇంజనీరింగ్, రెవెన్యూ, కుడా, పబ్లిక్ హెల్త్ జీడబ్ల్యూఎంసి ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి. ఈఈ భీమ్ రావు, ఇరిగేషన్ డీఈ మధుసూదన్, పబ్లిక్ హెల్త్ డీఈ మొజామిల్, బల్దియా డీఈ రంగారావు. ఏఈ సౌజన్య, ఇరిగేషన్ ఏఈ వేణు గోపాల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జాతరకు విచ్చేసిన ప్రముఖులు..





**మేడారం,జనవరి31(విజన్ ఆంధ్ర) :** వనదేవతల దర్శనానికి పలువురు ప్రముఖులు తరలి వచ్చారు. శుక్రవారం రాత్రి, శనివారం వారు నిలువెత్తు బంగారం సమర్పించడంతోపాటు సమ్మక్క సారలక్కను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర దంపతులు శుక్రవారం రాత్రి శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కుటుంబ సమేతంగా శనివారం ఉదయం 5 గంటలకు మేడారం శ్రీ సమ్మక్క- సారలమ్మ ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించారు. వీరి వెంట ములుగు అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఎండోమెంట్ శాఖ అధికారులున్నారు. హై కోర్ట్ జడ్జీలు సృజన, రాణి కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనానికి రాగా వారికి పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు ప్రసాదం అందచేశారు. ఐజీ తరుణ్ జోషి, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ కలెక్టర్, మహబూబాద్ ఎసీ స్నేహ శబరిష్ కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మేడారం జాతరలో వన దేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకొని, గద్దెలకు మొక్కులు సమర్పించుకున్నారు





## మూగ జంతువులపై జాలి, దయా కలిగి ఉండాలి

### పశు వైద్యాధికారి మనోహర్ కృష్ణ కుమార్




**మరిపెడ,జనవరి31(విజన్ ఆంధ్ర) :** మూగ జంతువులపై జాలి, దయ కలిగి ఉండాలని పశు వైద్యాధికారి మనోహర్ కిష్ట కుమార్ అన్నారు. శనివారం మండలంలోని జడ్పర్ల ప్రాథమిక పాఠశాలలో సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. మూగజీవాలైన జంతువులను కొట్టిన, హింసించిన,చట్టరీత్యా నేరమన్నారు. వేసవికాలం ఆసన్న మైనందున జంతువులు పక్షులకు నీటిని, ఆహారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. మూగజీవాలకు స్వేచ్ఛనివ్వడం మన కనీస బాధ్యత అన్నారు. జంతువులు లేనిదే భూమిపై మానవమనగడా సాగడం కష్టతర మన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మతి, ఉప సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రియదర్శిని, ఏ ఈ ఓ స్రవంతి, పాఠశాల హెచ్ఎం గుడిబోయిన నారాయణ, నరసింహా, పవన్, అంగనవాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో ఐఎంఎ వరంగల్ ఉచిత వైద్య సేవలు

**మేడారం ,జనవరి31(విజన్ ఆంధ్ర) :** మేడారం సమ్మక్క -- సారలమ్మ మహా జాతర సందర్భంగా ఐ ఎం ఏ - వరంగల్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు విస్తృత స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించారు . ఈ కార్యక్రమం డీఎంహెచ్ఓ లు డా. అప్పయ్య , డా. సాంబశివ రావు , డా. మధుసూదన్ ,డా. గోపాల్ రావు సమన్వయంతో నిర్వహించబడ్డాయి .ఈ సేవలను డా. కె. అశోక్ రెడ్డి వాహనాలకు జెండా ఊపి ప్రారంభించగా వరంగల్ ఐ ఎం ఏ అధ్యక్షుడు డా. పి. మన్మోహన్ రాజు , కార్యదర్శి డా. ఎస్. శిరీష్ కుమార్ నాయకత్వం వహించారు . ఇక డా. ఎం శేషు మాధవ్ ,డా. సుదీప్, డా. అన్వర్ మియా ,డా. పి. ప్రవీణ్, డా. కొత్తగట్టు శ్రీనివాస్ , డా. డి. మహేశ్వర్ , డా. వి. నరేష్ కుమార్, డా. కరుణాకర్ , డా. అభిలాష్ తమ ఉచిత వైద్య సేవలందించారు .ఐ ఎం ఏ రాష్ట్ర శాఖ,క్యూర్ వెల్ హాస్పిటల్ -- వరంగల్,శ్రీ శ్రీనివాస సన్ షైన్ హాస్పిటల్ -- వరంగల్ వారి సహకారంతో ఉచిత అంబులెన్సు సేవలు అందించబడ్డాయి . ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి, ఆరోగ్య సేవా సిబ్బందికి , చికిత్స పొందుతున్న రోగులకు ఐ ఎం ఏ వరంగల్ ఆధ్వర్యంలో మాస్కులు పంపిణీ చేయబడాయి .భక్తుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తక్షణ చికిత్సలు, ప్రథమ చికిత్స, మందుల పంపిణీ నిర్వహించారు .

# వర్ధన్నపేట మున్సిపాలిటీ పై

# కాంగ్రెస్ మూడు రంగుల జెండాను రెపరెపలాడిద్దాం..

## మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు...

**వరంగల్ /వర్ధన్నపేట జనవరి31(విజన్ ఆంధ్ర) :** మనమంతా సమిష్టిగా పనిచేసి వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం రోజున వర్ధన్నపేట పట్టణంలోని ఎన్నికల కార్యాలయంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులి పాల్గొన్నారు.అనంతరం 12వ వార్డు నుంచి 40 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో మంత్రి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సర్వే ప్రకారంగానే టికెట్లు కేటాయించబడతాయని స్పష్టం చేశారు. పార్టీ టికెట్ ఎవరికీ కేటాయించినా, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని భరోసా ఇచ్చారు. టికెట్ రాని వారు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, పార్టీ పరంగా వారికి కూడా సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని తెలిపారు..

కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లే దిశగా దీ=ూ డోఖా కార్డులను ఇంటింటికి పంపిణీ చేస్తామని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విశ్వాసాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగిస్తారని ధీమా వ్యక్తం చేస్తూ, ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా వర్ధన్నపేటలో ఘనంగా ఎగురవేస్తామని పేర్కొన్నారు..

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రతి వార్డుకు పదిమంది చొప్పున ఇన్‌చార్జీలను నియమించి, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు..

సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక మార్కు కనిపించేలా వర్ధన్నపేటను రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు...

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... వర్ధన్నపేట ప్రజలకు తాను ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తానని స్పష్టం చేశారు. వర్ధన్నపేటలో వంద పడకల ఆసుపత్రిని తానే ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టి పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



నియోజకవర్గంలోని తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి, అక్కడి ప్రజలకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. వర్ధన్నపేట మున్సిపాలిటీని తామే కైవసం చేసుకుంటామని కొందరు మాజీలు పగటి కళలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని పగటి కళలు కన్నా వర్ధన్నపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12 వార్డులు ఉన్నాయని, ఆ 12 వార్డులన్నింటినీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనే పూర్తి నమ్మకం తనకు ఉందని మంత్రి స్పష్టం చేశారు. గత రెండేళ్లలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలను నేరుగా పేద ప్రజలకు అందించిందని గుర్తు చేశారూ..మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇండ్ల వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలిచిందని తెలిపారు. ఈ సంక్షేమ పాలనకు మద్దతుగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు...

ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి వెల్లడించారు. పాలేరు నుంచి వర్ధన్నపేటకు రావడానికి తనకు కేవలం 55 నిమిషాల సమయమే పడుతుందని, అంత సన్నిహితంగా వర్ధన్నపేట అభివృద్ధిని తాను పర్యవేక్షిస్తున్నానని తెలిపారు...ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80 శాతం వరకు కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు సర్వేలు, మెరిట్ ఆధారంగానే కేటాయిస్తామని, పార్టీ టికెట్ ఎవరికీ కేటాయించినా ప్రతి కార్యకర్త తానే సీఎం రేవంత్ రెడ్డి, తానే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్న భావనతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు..

కౌన్సిలర్‌గా అవకాశం రాని వారికి కూడా పార్టీలో తగిన గుర్తింపు కల్పించే బాధ్యత తమదేనని స్పష్టం చేస్తూ, వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వార్డు ఇంచార్జిలు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.